జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## వరంగల్
ములుగు - మహబూబాబాద్
జనగామ - జయశంకర్ భూపాలపల్లి - హన్మకొండ
సోమవారం | 23 | మార్చి | 2026 | పేజీలు : 12



# పర్యావరణాన్ని రక్షించడమే ‘భావితరాలకు మనం ఇచ్చే ఆస్తులు’

- రాష్ట్ర పంచాయ తీరాజ్, గ్రామీణాభి వృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క
- నీటిని పొదుపుగా విని యోగించుకోవాలి
- సర్పంచ్ కి 'హర్ ఘర్ జల్ సర్టిఫికెట్' అందించిన మంత్రి
- అంతర్జాతీయ జల దినోత్సవం లో పాల్గొన్న మంత్రి సీతక్క, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

**ఆత్మకూరు/తిరుమలగిరి, మార్చి 22, (ప్రజాజ్యోతి):** పర్యావరణాన్ని రక్షించడమే 'భావితరాలకు మనం ఇచ్చే ఆస్తులు' అని, మానవ మనుగడకు నీరు అనేది ప్రాణాధారమని, నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. ఆదివారం అంతర్జాతీయ జల దినోత్సవాన్ని పురస్కరించుకొని హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం తిరుమలగిరి గ్రామంలో గ్రామ సర్పంచ్ దేవేంద్ర అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మంత్రి అనసూయ సీతక్క తో పాటు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ కలెక్టర్ చాహత్ బాజ్ పాయి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ప్రతి నీటి బొట్టు ఎంతో విలువైనదని, ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వినియోగించుకోకపోతే రానున్న రోజుల్లో మానవ మనుగడకే ముప్పు ఏర్పడుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన–ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామాలలో పలు కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, దీనిలో భాగంగా ప్రపంచ నీటి దినోత్సవాన్ని నేడు జరుపుకోవడం గొప్ప విషయమని అన్నారు. ప్రతి ఒక్కరు నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకున్నప్పుడే భావి తరాలకు నీటి ఇబ్బందులు ఏర్పడవని పేర్కొన్నారు. భూగర్భ జలాలు పెరిగేందుకు ప్రతి ఒక్కరూ తమ ఇంటి

మిగతా 2 లో...




# హాస్టల్ లో నిర్లక్ష్యం... పదో తరగతి విద్యార్థులకు ప్రమాదం

- పది పరీక్షల సమయంలో గాయాలతో ఆసుపత్రిలో ఇద్దరు విద్యార్థులు
- నిత్యం సమస్యలతో విద్యార్థుల పోరాటం
- విద్యార్థులకు శాపంగా మారిన ప్రతి పరీక్షకు ఐదు రోజుల వ్యవధి
- అధికారుల నిర్లక్ష్యం

**దామెర, మార్చి 22 (ప్రజాజ్యోతి):** హనుమకొండ జిల్లా దామెర మండలం ఒగ్లాపూర్ శివారులోని ఎస్విఐటి ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో కొనసాగుతున్న సోషల్ వెల్ఫేర్ హాస్టల్లో అనేకమైన సమస్యలతో విద్యార్థులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. హాస్టల్ లో జరిగే ఎన్నో

మిగతా 2 లో...



# నీరే మనిషికి జీవనాధారం

- ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం
- నీటి సంరక్షణపై కలెక్టర్ డా. సత్య శారద పిలుపు

2 లో...



- పర్వతగిరిలో రూ.83 లక్షల చెక్కుల వర్షం..
- అర్హులందరికీ సీఎం సహాయ నిధి.. ఎమ్మెల్యే నాగరాజు క్లారిటీ
- ఒక్క రూపాయి కూడా ఇవ్వొద్దు... పథకాలు మీ హక్కు!
- ఇందిరమ్మ ఇళ్లలో అవినీతి ఉంటే వదిలేది లేదు..!
- మహిళలను కోటీశ్వరులుగా చేస్తాం..!
- పేదల సంక్షేమమే మా ప్రభుత్వం లక్ష్యం ఎమ్మెల్యే నాగరాజు

# పేదలే ప్రాధాన్యం.. కాంగ్రెస్ ప్రభుత్వమే భరోసా..!

**పర్వతగిరి, మార్చి 22 (ప్రజాజ్యోతి)** పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు పేర్కొన్నారు. పర్వతగిరి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా మండలానికి చెందిన 83 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.83,09,628 విలువైన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు పోసి, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే నాగరాజు

మిగతా 2 లో...



## పేదలే ప్రాధాన్యం.. కాంగ్రెస్ ప్రభుత్వమే భరోసా..!





(మొదటి పేజీ తరువాయి...)

బైక్ ర్యాలీగా ఎంపీడీవో కార్యాలయానికి చేరుకుని కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని అన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేదలకు సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా కల్పిస్తూ అండగా నిలుస్తోందని తెలిపారు. పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా ప్రతి ఒక్కరికీ సహాయం అందిస్తామని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కళ్యాణలక్ష్మి పథకం ద్వారా పేద కుటుంబాల ఆడపడుచులకు ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. అలాగే రేషన్ కార్డుదారులందరికీ ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని చెప్పారు. మహిళల ఆర్థికాభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటూ రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ఎవరైనా డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హెచ్చరించారు. ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకత పాటిస్తామని, ప్రజలు ఎవరికి ఒక్క రూపాయి కూడా ఇవ్వాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్నామని, వర్ధన్నపేట నియోజకవర్గంలో విద్య, వైద్య రంగాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. "డయల్ యువర్ ఎమ్మెల్యే" కార్యక్రమం ద్వారా ప్రజలు తమ సమస్యలను తెలియజేయాలని సూచించారు. కార్యక్రమం అనంతరం ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో నిర్మాణంలో ఉన్న మోడల్ హౌస్‌ను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో వెంకట స్వామి, ఎంపిఓ శేషు, మండల పార్టీ అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని రక్షించడమే 'భావితరాలకు మనం ఇచ్చే ఆస్తులు'





(మొదటి పేజీ తరువాయి...)

పరిసర ప్రాంతాల్లో ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. విచ్చలవిడిగా నీటిని వృధాచేయడం వల్ల నీటిని కొనుక్కునే పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. చెట్లు పెంచని పక్షంలో రానున్న రోజుల్లో గాలిని సైతం కొనాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామాలకు సమీపంలోని చెరువులను కాపాడుతూనే అడవులను కాపాడుకోవాలని, సూచించారు. గ్రామాలలో మిషన్ భగీరథ ద్వారా మంచినీటి సరఫరా జరుగుతుందని తెలిపారు. వాటర్ ప్లాంట్ల పై ఆధారపడకుండా గ్రామాలకు మిషన్ భగీరథ ద్వారా సరఫరా చేస్తున్న నీటిని వినియోగించుకోవాలని కోరారు. ప్రతి గ్రామంలో ఆర్డబ్ల్యూఎస్ అధికారులు మిషన్ భగీరథ ద్వారా సరఫరా చేస్తున్న శుద్ధమైన నీరు వినియోగంపై ప్రజలకు విస్తృతమైన అవగాహన కల్పించాలని ఆదేశించారు. అదేవిధంగా పంటలకు అధిక రసాయనిక ఎరువులను వినియోగిస్తున్నారని, వాటి వినియోగాన్ని తగ్గించుకోవాలని రైతులకు సూచించారు. రసాయనిక ఎరువులు వినియోగం పెరగడంతో క్యాన్సర్, ఇతర అనారోగ్య సమస్యలకు కారణమవుతున్నాయని అన్నారు. ఈ సమావేశంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామాలలో మిషన్ భగీరథ నీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. జీవనానికి మూలాధారమైన పంచభూతాలైన గాలి నీరు నిప్పు ఆకాశము భూమిని ఇంత పరిశుభ్రంగా ఉంచితే మనతోపాటు భవిష్యత్ తరాలకు అంతా మేలు కలుగుతుందన్నారు. రాబోయే తరాలకు పర్యావరణం పంచభూతాలను పరిరక్షించుకోవాల్సిన ఆలోచన ప్రతి ఒక్కరిలో రావాలన్నారు. విలువైన నీరును వృధా చేయవద్దని సూచించారు. ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి అన్నారు. నీటిని పొదుపుగా వాడుతూ భవిష్యత్ తరాలకు అందించే బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి మాట్లాడుతూ.. జిల్లాలోని గ్రామాలకు ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నల్ల కనెక్షన్ ఇచ్చి శుద్ధమైన నీటిని సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. రానున్న రోజుల్లోనూ గ్రామాల్లో తాగునీటి సరఫరాకు ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా మిషన్ భగీరథ ద్వారా పంపిణీ చేస్తున్న శుద్ధ నీరు, ప్రైవేట్ వాటర్ ప్లాంట్ల నుండి వినియోగించే నీరు గురించి అధికారులు డెమో ప్రదర్శించారు. పరకాల ఆర్డిఓ డాక్టర్ కన్నం నారాయణ, మిషన్ భగీరథ ఈఈ గాయత్రి, స్థానిక తహసిల్దార్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస రెడ్డి, ఇతర అధికారులతో పాటు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు, వివిధ గ్రామాల సర్పంచ్ లు, మహిళలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## నీరే మనిషికి జీవనాధారం



**వరంగల్, మార్చి 22(ప్రజాజ్యోతి):** ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ప్రపంచ జల దినోత్సవాన్ని పురస్కరించుకుని వర్ధన్నపేట మండలం కొత్తపల్లి గ్రామంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నీటి సంరక్షణ, ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించారు. రంగోలి ముగ్గులు, కోలాటం, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ నీటిని వృథా చేయకుండా మితంగా వినియోగించాలని సూచించారు. భూగర్భ జలాల సంరక్షణ, వర్షపు నీటి నిల్వ విధానాలు, నీటి వనరుల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. నీరు జీవానికి మూలాధారం కావున భవిష్యత్ తరాల కోసం దాన్ని కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసి భూగర్భ జలాలను పెంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మిషన్ భగీరథ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నీటి శుద్ధి విధానాన్ని డెమో ద్వారా ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఈఈ సునీత, వర్ధన్నపేట తహసీల్దార్ విజయసాగర్, ఎంపీడీవో వెంకటరమణ, కొత్తపల్లి సర్పంచ్ సునీత, స్థానిక అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు గ్రామస్థులు పాల్గొన్నారు.

# హాస్టల్ లో నిర్లక్ష్యం... పదో తరగతి విద్యార్థులకు ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి...)

ఇబ్బందికర విషయాలు గుట్టు చప్పుడు కాకుండా బయటకు తెలియనీయకుండా సిబ్బంది గోప్యంగా ఉంచుతున్నారు. ఎన్నో రోజులుగా వాచ్మెన్ లేకపోవడం వల్ల హాస్టల్లో అనేక సమస్యలు తలెత్తుతున్నాయి. మిగతా సిబ్బందికి వాచ్ మెన్ డ్యూటీ వేస్తున్నారు. వారు డ్యూటీ సక్రమంగా నిర్వహించకపోవడంతో విద్యార్థులు అదును చూసుకొని బయటకు వెళ్తున్నారు. ప్రభుత్వం లక్షలు వెచ్చించి హాస్టల్స్ నిర్వహిస్తుంటే వాచ్మెన్ అవసరం అనే విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లక పోవడంతో విద్యార్థులు పెద్ద ప్రమాదానికి గురికావాల్సి వచ్చింది. దీనికి తోడు బోధనా సిబ్బందికి వార్డెన్ బాధ్యతలు ఇవ్వటంతో హాస్టల్ లో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ప్రిన్సిపల్ డ్యూటీలు వేయడంలో విఫలమవడం వల్లనే విద్యార్థులు క్రమశిక్షణ తప్పుతున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సోషల్ వెల్ఫేర్ హాస్టల్‌లో చదువుతున్న పదో తరగతి విద్యార్థుల భద్రతపై ప్రశ్నలు తలెత్తే ఘటన చోటుచేసుకుంది. హాస్టల్‌లో ఉండాల్సిన ఇద్దరు విద్యార్థులు శనివారం రాత్రి బయటకు వెళ్లి, బైక్‌పై ప్రయాణిస్తుండగా ప్రమాదానికి గురయ్యారు. ఈ ఘటనలో ఇద్దరు విద్యార్థులకు తీవ్ర గాయాలు కాగా, వారిని వెంటనే వరంగల్ ఎంజీయం ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం పరీక్షల సమయం కావడంతో ఈ ప్రమాదం విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం చూపుతోంది. గాయాల కారణంగా వారు పరీక్షలకు హాజరుకాలేకపోతున్నారు. స్థానికుల ప్రకారం, హాస్టల్‌లో సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్లే విద్యార్థులు రాత్రివేళ బయటకు వెళ్లినట్లు తెలుస్తోంది. రాత్రి సమయాల్లో విద్యార్థుల హాజరు నమోదు, భద్రతా చర్యలు సరిగా పాటించకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి ఉదాహరణగా మారింది. ఈ ఘటనపై తల్లిదండ్రులు, ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. "పిల్లలను ప్రభుత్వ హాస్టల్‌లో ఉంచితే భద్రత ఉంటుందని నమ్మాం. కానీ ఇలాంటి ఘటనలు జరిగితే ఎలా?" అని ప్రశ్నిస్తున్నారు. ఇక ఈ ఘటనపై సంబంధిత అధికారులు విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. హాస్టల్ వార్డెన్, సిబ్బంది బాధ్యతపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. రాత్రి హాస్టల్ నుండి బయటకు వెళ్లిన ఇద్దరు విద్యార్థులు బైక్ ప్రమాదంలో తీవ్ర గాయాలు, పరీక్షల సమయంలో హాజరు కాలేకపోతున్న పరిస్థితి హాస్టల్ నిర్వహణపై విమర్శలు వస్తున్నాయి. ఈ ఘటనతో ప్రభుత్వ హాస్టల్‌లలో భద్రతా వ్యవస్థపై మరో సారి చర్చ మొదలైంది. విద్యార్థుల భద్రతకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**విద్యార్థులకు శాపంగా మారిన పరీక్షల విరామం...హాస్టల్ పర్యవేక్షణలో లోపాలు బహిర్గతం..**

పదవ తరగతి పరీక్షల్లో ప్రతి పరీక్షకు ఐదు రోజుల విరామం ఇవ్వడం విద్యార్థులకు ఉపశమనం కంటే సమస్యగా మారుతోంది. ఎక్కువ గ్యాప్ ఉండటంతో విద్యార్థులు చదువుపై దృష్టి కోల్పోయి అలసత్వానికి లోనవుతున్నారని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక ప్రభుత్వ సోషల్ వెల్ఫేర్ హాస్టళ్లలో ఉన్న విద్యార్థుల పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారింది. సరైన పర్యవేక్షణ లేకపోవడంతో కొందరు విద్యార్థులు రాత్రి వేళల్లో హాస్టల్ నుంచి బయటకు వెళ్లే ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. ఇద్దరు పదో తరగతి విద్యార్థులు హాస్టల్ నుంచి బయటకు వెళ్లి బైక్ ప్రమాదానికి గురై గాయపడిన ఘటన దీనికి ఉదాహరణగా నిలిచింది. పరీక్షల మధ్య ఎక్కువ విరామం ఉండటం వల్ల హాస్టల్‌లో క్రమశిక్షణ తగ్గిపోతుందని, విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకోవటం లేదని విమర్శలు వస్తున్నాయి. మరో వైపు, హాస్టల్ వార్డెన్లు, సిబ్బంది విద్యార్థుల హాజరు, భద్రతపై సరైన పర్యవేక్షణ చేయకపోవడం కూడా ఈ పరిస్థితికి కారణమవుతోంది.

ఈ నేపథ్యంలో తల్లిదండ్రులు, ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. "పరీక్షల సమయంలో విద్యార్థులు పూర్తిగా చదువుపై దృష్టి పెట్టేలా చర్యలు తీసుకోవాలి. అవసరానికి మించి వ్యవధి ఇవ్వడం వల్ల ప్రయోజనం కంటే నష్టమే ఎక్కువ" అని పలువురు అభిప్రాయపడుతున్నారు.



# కాంగ్రెస్ బడ్జెట్ డొల్ల... ప్రజలను నిరాశపరిచిన ఆర్థిక ప్రణాళిక



**హసన్‌పర్తి,మార్చి-22(ప్రజాజ్యోతి):** హసన్‌పర్తి మండల కేంద్రంలో భారత రాష్ట్ర సమితి ముఖ్య నాయకుల సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ నేతలు రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక ప్రణాళికపై తీవ్ర విమర్శలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు హామీలు మాటలకే పరిమితమయ్యాయని, వాటి అమలుకు ఒక్క పైసా కూడా ఖర్చు చేయలేదని ఆరోపించారు. తాజా ఆర్థిక ప్రణాళిక పూర్తిగా డొల్లగా ఉండి, ప్రజలను నిరాశపరిచిందన్నారు. యువతకు ఉపాధి కల్పనలో భాగంగా ప్రకటించాల్సిన ఉద్యోగాల పట్టికపై ప్రభుత్వం మౌనం పాటిస్తోందని విమర్శించారు. మహిళల సంక్షేమానికి సంబంధించిన మహాలక్ష్మి పథకంలో ప్రతి నెల ఇచ్చే రూ.2,500 గురించి ఎక్కడా ప్రస్తావన లేకపోవడం బాధాకరమన్నారు. కౌలు రైతుల పట్ల కనికరం చూపకుండా ప్రభుత్వం వ్యవహరిస్తోందని, రైతు బంధు అమలు కాకపోవడంతో ప్రజల్లో ప్రభుత్వంపై నమ్మకం తగ్గిందని తెలిపారు.ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళిక నిధులను గతంతో పోల్చితే ఈసారి కోత విధించారని ఆరోపించారు. యువత అభివృద్ధికి సంబంధించిన చర్యలు కనిపించడం లేదని, ఇది ఆందోళనకరమని పేర్కొన్నారు.భారత రాష్ట్ర సమితి పాలనలో సుమారు మూడు లక్షల ఎనభై ఐదు వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి అనేక పెద్ద ప్రాజెక్టులను పూర్తి చేశామని గుర్తుచేశారు. వరంగల్ ఆరోగ్య నగర నిర్మాణానికి రూ.1500 కోట్లతో 24 అంతస్తుల భవనం నిర్మించామని, దేవాదుల ప్రాజెక్టుకు భారీ నిధులు వెచ్చించి పూర్తి చేశామని తెలిపారు.ప్రస్తుత ప్రభుత్వం అభివృద్ధి కోసం ఖర్చు చేసిన నిధులను ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. గతంలో మంజూరు చేసిన రహదారుల పనులకు నిధులు కేటాయించడం లేదని, శాసనసభలో ప్రజా సమస్యలు ప్రస్తావించేందుకు అవకాశాలు లేకుండా పోయాయని విమర్శిం చారు.అంతేకాకుండా, గ్రామాభివృద్ధి నిధులు కేవలం కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచులకు మాత్రమే కేటాయిస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి ప్రభుత్వానికి త్వరలో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని పేర్కొన్నారు.ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు బండి రజిని కుమార్, డివిజన్ అధ్యక్షుడు పావు శెట్టి శ్రీధర్, జిల్లా నాయకుడు సంఘాల విక్టరీ బాబు, మాజీ దేవస్థాన కమిటీ అధ్యక్షుడు చింత లక్ష్మణ్, మాజీ సహకార సంఘం అధ్యక్షుడు జక్కు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పరామర్శించిన దుంపేటి నాగరాజు



**పరకాల, మార్చి 22, (ప్రజా జ్యోతి):** పట్టణంలోని 7వ వార్డ్‌కు చెందిన అడప రాజు మరణం పట్ల స్థానిక నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారికి నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో 7వ వార్డ్ బీఆర్ఎస్ పార్టీ కాంటెస్టెడ్ కౌన్సిలర్, టౌన్ వైస్ ప్రెసిడెంట్ దుంపేటి నాగరాజు, మాజీ ఏఎంసీ డైరెక్టర్ అడప రాజు, బీఆర్ఎస్ నాయకులు కనుకుంట్ల రాజు, అడప రామకృష్ణ, అడప శ్రీనివాస్, అడప మొగిలి, అడప సుధాకర్, అడప రవి, ఓదెల కుమారస్వామి, దుంపేటి లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఆగి ఉన్న లారీని ఢీ కొట్టిన కారు.. ఒకరి మృతి



**ఆత్మకూరు, మార్చి 22 (ప్రజాజ్యోతి):** ఆగి ఉన్న లారీని కారు ఢీకొన్న ఘటనలో ఒక వ్యక్తి స్పాట్లోనే మృతి చెందగా మరో వ్యక్తికీ తీవ్ర గాయాలైన సంఘటన హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం కటాక్షపూర్ గ్రామ శివారులో జాతీయ రహదారిపై చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. హనుమకొండ జిల్లా కాజీపేటకు చెందిన పర్రెపాటి రాకేష్ (29) అనే వ్యక్తి ఫాతిమా ఐటిఐ కాలేజ్ నందు టీచర్‌గా పని చేస్తున్నాడు. మార్చి 21 శనివారం సాయంత్రం సమయంలో ఇంటి నుండి తన కారు తీసుకొని బయటకు వెళ్ళాడు. కారులో పత్రి వంశీకృష్ణ, గంధం నాగ శ్రవణ్ అను ఇద్దరితో కలిసి హనుమకొండ నుండి ములుగు వైపు వెళుతున్నారు. ఈ క్రమంలో ఆదివారం తెల్లవారు జామున 3 గంటల సమయంలో కటాక్షపూర్ పెద్ద చెరువు దాటిన తరువాత వీరు ప్రయాణించే కారు రోడ్డు పక్కన నిలిపిన లారీ ని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో కారు డ్రైవింగ్ చేస్తున్న రాకేష్ స్పాట్ లోనే మృతి చెందాడు. ముందు సీట్ లో కూర్చున్న వంశీకృష్ణకు బలమైన గాయాలు కాగా తీవ్ర రక్త శ్రావం అయ్యింది. కారులో వెనుక సీట్లో ప్రయాణిస్తున్న నాగశ్రవణ్ గాయలైన వారిని 108 లో ఎంజీయం తరలించారు.బానోతు దస్రు నాయక్ కు చెందిన లారీని రోడ్డు పక్కన నిర్లక్ష్యంగా, ఎలాంటి ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా, ఎలాంటి ప్రమాద హెచ్చరిక సూచికలు ఏర్పాటు చేయక పోవటం వల్లనే ప్రమాదం జరిగిందని మృతుని కుటుంబ సభ్యులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. నిలిపి వేసిన లారీ కనిపించక పోవటం వల్లనే ప్రమాదం జరిగిందని మృతుని తల్లి వినోద ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆత్మకూరు సీఐ సంతోష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

## మాట ఇచ్చారు నిలబెట్టారు

- ఫాదర్ కొలంబో చిన్నారి కానుక పథకం కింద 5000 రూపాయల ఆర్థిక సహాయం

**ధర్మసాగర్, మార్చి22( ప్రజాజ్యోతి )**కరుణాపురం గ్రామంలో సర్పంచ్ గుర్రపు రీనా ప్రవీణ్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు. సర్పంచ్ ఎన్నికల సందర్భంగా అమ్మాయి పుడితే 5000రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. ఇటీవల కరుణాపురం గ్రామానికి చెందిన ఆకారపు హరీష్ , బిందు దంపతులకు పాప జన్మించగా, సర్పంచ్ గుర్రపు రీనా ప్రవీణ్ వారి నివాసానికి వెళ్లి "ఫాదర్ కొలంబో చిన్నారి కానుక" పేరుతో 5000రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు సర్పంచ్ హామీ నిలబెట్టుకున్నందుకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆకారపు అనిల్ కుమార్, వార్డు మెంబర్ ఆకారపు అరుణ్, రాజారాపు సుమన్, రాజారాపు ప్రమోద్, పురుమాణి కిరణ్ యాదవ్, పాశం ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.



## పసుల సమ్మయ్యకు నివాళులు



**పరకాల, మార్చి 22, (ప్రజా జ్యోతి):** పట్టణంలోని 18వ వార్డుకు చెందిన పసుల సమ్మయ్య మృతిచెందగా, మాజీ వైస్ చైర్మన్ రేగురి విజయపాల్ రెడ్డి ఆయన మృతదేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో 19వ వార్డు కంటెస్టెడ్ కౌన్సిలర్ అభ్యర్థి ఏకు బొబ్బిలి, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు చర్లపల్లి శ్రీనివాసు, 18వ వార్డు అధ్యక్షుడు ఏకూర రఘుపతి, 19వ వార్డు అధ్యక్షుడు బొట్ల నరేష్, ఏకు గడ్డం రమేష్ మరియు బీఆర్‌ఎస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## జల సంరక్షణకు పునరంకితం కావాలి




**హన్మకొండ జిల్లా ప్రతినిధి,మార్చి 22, (ప్రజా జ్యోతి):** "జలమే సకల జీవులకు ప్రాణాధారం... భావితరాల కోసం నీటిని పొదుపుగా వినియోగించాలి" అని రతన్ సింగ్ ఠాగూర్ మరియు కోడిమాల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు.34వ ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా 'యూత్ ఫర్ సొసైటీ' ఆధ్వర్యంలో నీటి పొదుపుపై అవగాహన ర్యాలీ మరియు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన వారు మంచి నీటి ప్రాముఖ్యతపై ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐక్యరాజ్య సమితి ఈ సంవత్సరానికి "నీరు మరియు లింగ సమానత్వం" అనే థీమ్‌ను ప్రకటించిందని, నీరు అందరికీ సమానంగా లభిస్తే సమాజంలో సమానత్వం, ఐక్యత పెరుగుతాయని తెలిపారు. ప్రపంచంలో లభించే నీటిలో కేవలం మూడు శాతం మాత్రమే తాగునీటిగా ఉపయోగపడుతుందని, అందులో కూడా చాలా స్వల్ప శాతం మాత్రమే అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు.ప్రతి వర్షపు బొట్టును సంరక్షిస్తూ, నీటి వృధాను అరికట్టి భవిష్యత్ తరాల కోసం జలాన్ని కాపాడాలని సూచించారు. నీరు లేకుండా మానవ మనుగడ అసాధ్యమని, అందువల్ల ప్రతి ఒక్కరూ జల సంరక్షణకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో యూత్ ఫర్ సొసైటీ సభ్యులు దేవి శ్రీ ప్రసాద్, నీరజ్, రుత్విక్, విష్ణు, రోహిత్, అర్జున్ కార్తికేయ, రాజు పాల్గొన్నారు.

## భద్రకాళి బండ్, మ్యూజికల్ గార్డెన్ పనుల్లో వేగం పెంచాలి

- ఇనగాల వెంకట్రామ్ రెడ్డి





**హన్మకొండ జిల్లా ప్రతినిధి, మార్చి 22 (ప్రజా జ్యోతి):**వరంగల్ నగరాన్ని పర్యాటక రంగంలో అగ్రగామిగా నిలిపేందుకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ఆదివారం రోజు సిపీవో అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావుల తో పాటు సంబందిత అధికారులతో కలిసి సందర్శించారు. ఇందులో భాగంగా నేడు హంటర్ రోడ్ లోని చారిత్రక వరంగల్ నగరానికి తలమానికంగా నిలుస్తున్న భద్రకాళి బండ్ (బయోడైవర్సిటీ పార్క్) మరియు కాకతీయ మ్యూజికల్ గార్డెన్‌లలో జరుగుతున్న పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పర్యాటకుల సౌకర్యార్థం భద్రకాళి బండ్ హంటర్ రోడ్ వైపు చేపడుతున్న రెండో దశ అభివృద్ధి పనులను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. భద్రకాళి అమ్మవారి ఆలయం చుట్టూ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మాడ వీధుల పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. భద్రకాళి చెరువులో నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడంతో పాటు, మధ్యలో 9 నవగ్రహ దీవులను సుందరంగా తీర్చిదిద్దుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. పర్యాటకులను ఆకర్షించేందుకు తెలంగాణలోనే తొలిసారిగా భద్రకాళి సరస్సుపై సుమారు రూ. 60 కోట్ల అంచనా వ్యయంతో కేబుల్ కార్ మరియు గ్లాస్ బ్రిడ్జ్ ఏర్పాటు చేసే ప్రతిపాదనలు పరిశీలనలో ఉన్నాయని, దీనివల్ల వరంగల్ పర్యాటక రంగం అంతర్జాతీయ స్థాయికి చేరుకుంటుందని ఆయన పేర్కొన్నారు. వాకింగ్ ట్రాక్, ల్యాండ్‌స్కేపింగ్, విద్యుత్ దీపాల ఏర్పాటుతో పాటు పర్యాటకుల కోసం ఫుడ్ స్టాల్స్ మరియు బోటింగ్ సౌకర్యాలను మరింత మెరుగుపరుస్తామని హామీ ఇచ్చారు. భద్రకాళి సరస్సు చుట్టూ జరుగుతున్న మాడ వీధుల నిర్మాణం, ఘాట్ల అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భద్రకాళి ఆలయ ఆధ్యాత్మికత దెబ్బతినకుండా పనులు జరగాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.కాకతీయ మ్యూజికల్ గార్డెన్ దశాబ్దాలుగా నిరాదరణకు గురైన కాకతీయ మ్యూజికల్ గార్డెన్‌కు పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు సుమారు రూ. 3.5 కోట్ల వ్యయంతో ఆధునీకరణ పనులు జరుగుతున్నాయని, ఇందులో భాగంగా కొత్తగా మ్యూజికల్ ఫౌంటెన్ ఏర్పాటు, ఆకర్షణీయమైన బటర్ ఫ్లై పార్క్ నిర్మాణం, పిల్లల కోసం అత్యాధునిక ఆట పరికరాలతో కూడిన చిల్డ్రన్ ప్లే ఏరియా, ల్యాండ్ స్కేపింగ్, విద్యుత్ దీపాల ఏర్పాటు, గార్డెన్ లోపల కొత్తగా లోటస్ పాండ్ (తామర కొలను) మరియు ఔషధ మొక్కల పెంపకం పనులను పరిశీలించారు.

## కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటా: చల్లా ధర్మారెడ్డి



**ఆత్మకూరు, మార్చి 22 (ప్రజాజ్యోతి ):** పార్టీకోసం కష్టపడుతూ అకాల మరణం పొందిన కార్యకర్తల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. ఆదివారం నియోజకవర్గంలోని ఆత్మకూరు మండలం అక్కంపేట, లింగమడుగుపల్లి, కటాక్షపూర్ గ్రామాలలో ఇటీవల వివిధ కారణాలతో మృతిచెందిన వాసరి రాజు, సిరీసే వాణి, ధ్యారంగుల సారయ్య, సావురి ఐలమ్మ కుటుంబాలను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించిన చల్లా ధర్మారెడ్డి, కుటుంబసభ్యులను ఓదార్చారు. అనంతరం వారి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జల దినోత్సవ వేడుకలకు విచ్చేసిన మంత్రి సీతక్కను సన్మానించిన రవిందర్ గౌడ్



**ఆత్మకూరు, మార్చి 22 (ప్రజాజ్యోతి ):** ప్రపంచ జల దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన వేడుకలకు హాజరైన మంత్రి సీతక్కకు తెలంగాణ కాంగ్రెస్ సేవాదళ్ వర్గాల నియోజకవర్గ అధ్యక్షుడు, పిఎసిఎస్ మాజీ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. నీటి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, భవిష్యత్ తరాలకు తాగునీటి కొరత లేకుండా ఉండాలంటే ఇప్పటి నుంచే జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వము నీటి వనరుల పరిరక్షణకు పలు కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో రైతు మృతి



**దామెర / ఊరుగొండ, మార్చి 22 (ప్రజాజ్యోతి ):** విద్యుత్ షాక్ తో రైతు మృతి చెందిన సంఘటన హనుమకొండ జిల్లా దామెర మండలం ఊరుగొండ గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఊరుగొండ గ్రామానికి చెందిన చెలిక దామోదర్ అను అతను వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తుండేవాడు. ఆదివారం ఊరుగోండ గ్రామ శివారులోని తన వ్యవసాయ భూమి వద్దకు వెళ్ళి పొలానికి నీళ్లు పారిస్తుండగా కరెంట్ పోవడంతో సమీపంలో ఉన్న ట్రాన్స్ ఫార్మర్ వద్దకు పోయి చూస్తుండగా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ కొట్టింది. గమనించిన చుట్టుప్రక్కల వారు వెంటనే 108 లో ఏంజీఏం హాస్పిటల్ కు తరలించగా అప్పటికే మృతిచెందినట్లుగా డాక్టర్లు నిర్ధారించారు. మృతుని భార్య చెలిక లలిత ఫిర్యాదు మేరకు దామెర ఎస్సై కొంక అశోక్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పంచాయతీ సిబ్బంది సమస్యలపై మంత్రికి వినతి పత్రం



**ఆత్మకూరు, మార్చి 22 (ప్రజాజ్యోతి ):** గ్రామ పంచాయతీ సిబ్బంది ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారం కోసం ఆదివారం పంచాయతీ రాజ్ మంత్రి కి గ్రామ పంచాయితీ మల్టి పర్పస్ సిబ్బంది వినతి పత్రం సమర్పించారు. రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు. అంతర్జాతీయ జల దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిధిగా విచ్చేసిన పంచాయతీ రాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) కు వినతి పత్రం అందచేశారు. సిబ్బందికి న్యాయం చేయాలని, వారి డిమాండ్లను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించాలని వారు విజ్ఞప్తి చేశారు. గ్రామపంచాయతిలో పని చేయుచున్న మల్టిపర్పస్ 51(జివో) నుండి మినహాయింపు చేసి పాత పద్దతి కొనసాగిస్తూ ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. కారోబార్లను, బిల్ కలెక్టర్లకు వివిద కేటగిరిలలో పని చేస్తున్న ఇతర సిబ్బంది అందరికి తెలంగాణ ప్రభుత్వం తీసుకవచ్చిన మల్టీపర్పస్ (51 జివో) విదానం వల్ల గ్రామ పంచాయతిలో వివిద కేటగిరిలలో పని చేయుచున్న సిబ్బంది అందరు ఇబ్బందిపడుచు మానసిక క్షోభకు గురవుతున్నారన్నారు. ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అదికారంలోకి వస్తే కనీస వేతనం మరియు ఉద్యోగ భద్రత కల్పిస్తామని మేనిఫెస్టోలో పొందుపరచడం జరిగిందని పేర్కొన్నారు. 9500 జీతముతో నిత్యవసర వస్తువులు మరియు హాస్పటల్ ఖర్చులకు భరించలేక కుటుంబ పోషణ భారముగా మారినది. మేము గత 20 నుండి 30 సంవత్సరాలుగా ఇదే గ్రామపంచాయతిలో పని చేస్తున్నామన్నారు. ఆరోగ్య బీమా, ఉద్యోగ భద్రత మరియు కనీస వేతనం కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాంబాబు, మేడిపల్లి కుమారస్వామి, తనుగుల నరేష్, పెరుమాండ్ల రాజు, గణిపాక శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ పాఠశాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి





**ఆత్మకూరు / తిరుమలగిరి, మార్చి 22 (ప్రజాజ్యోతి ):** ఆత్మకూరు మండలం తిరుమలగిరి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)ను జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ ఆదివారం సందర్శించి పాఠశాల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలోని 10వ మరియు 8వ తరగతి విద్యార్థినులతో మాట్లాడి, వారి చదువు ప్రగతిని, పరీక్షలకు సన్నద్ధతను గురించి తెలుసుకున్నారు. పదో తరగతి విద్యార్థినులు మంచి ఫలితాలు సాధించాలని, లక్ష్యాన్ని దృష్టిలో ఉంచుకుని కృషి చేయాలని సూచించారు. అనంతరం స్టోర్ రూమ్‌ను పరిశీలించి బియ్యం, ఇతర నిత్యావసర వస్తువుల నిల్వలను తనిఖీ చేశారు. విద్యార్థినుల కోసం తయారు చేస్తున్న భోజనాన్ని కూడా పరిశీలించి నాణ్యత ప్రమాణాలను పాటించాలని అధికారులకు సూచించారు. పాఠశాలకు సంబంధించిన వివిధ అంశాలపై ప్రత్యేక అధికారి వాసవి కలెక్టర్‌కు వివరాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డీఓ డాక్టర్ కన్నం నారాయణ, తహసీల్దార్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## వైద్య శాఖలో పదోన్నతులు

- పొందిన అధికారులకు ఘన సన్మానం



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, మార్చి 21, (ప్రజా జ్యోతి ):** వైద్య శాఖలో పరిపాలన అధికారులుగా పదోన్నతులు పొందిన ఉద్యోగులను హనుమకొండ జిల్లా టీఎన్జీవోస్ ఘనంగా సన్మానించింది. జిల్లా టీఎన్జీవోస్ అధ్యక్షులు, జేఏసీ చైర్మన్ ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో టీఎన్జీవోస్ భవన్‌లో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి పరిపాలన అధికారులుగా పదోన్నతులు పొందిన కూడికల వేణుగోపాల్, రమణ, రామాంజనేయులు, యుగంధర్, రవి కుమార్, గౌస్ పాషా, అఫ్జల్ ఖాన్, రాజేంద్ర ప్రసాద్, శ్రీనివాస్, అలీం తదితరులను ఉద్యోగ సంఘాల నేతలు సన్మానించారు. ఈ సందర్భంగా ఆకుల రాజేందర్ మాట్లాడుతూ, వైద్య శాఖలో సూపరింటెండెంట్ స్థాయి నుంచి అడ్మినిస్ట్రేటివ్ అధికారులుగా అధిక సంఖ్యలో పదోన్నతులు రావడం ఆనందదాయకమన్నారు. పదోన్నతులతో ఇతర జిల్లాలకు వెళ్తున్న అధికారులు తమ పనితీరుతో మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని కోరారు. పదోన్నతులు పొందిన వారందరూ టీఎన్జీవో సభ్యులేనని పేర్కొన్నారు. జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య మాట్లాడుతూ, పదోన్నతులు పొందిన అందరికీ టీఎన్జీవో తరఫున అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, గౌరవ అధ్యక్షుడు శ్యామ్ సుందర్, కేంద్ర సంఘం నేతలు రాము నాయక్, లక్ష్మీ ప్రసాద్, హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ కత్తి రమేష్, జిల్లా నేతలు నాగరాజు, సలీం, ఆకుల రాజమౌళి, బింగి సురేష్, రాజీవ్, అనిల్ రెడ్డి, శ్రీనివాస్, ప్రణయ్, పృథ్వి, కృష్ణ, నవీన్, శివ, కుమారస్వామి, మెహబూబ్, రాజు, మల్లే శం, సిద్ధార్థ, రాజేందర్, తిరుపతి, సాంబయ్య, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**ధర్మసాగర్, మార్చి22( ప్రజాజ్యోతి )** ధర్మసాగర్ మండలం నారాయణగిరి గ్రామ ఉప సర్పంచ్ వల్లపురెడ్డి రాజీమ్మా రెడ్డి తండ్రి వల్లపురెడ్డి చంద్రారెడ్డి (75) మరణించగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ముప్పారం గ్రామ మాజీ ఉప సర్పంచ్ తాళ్లపల్లి వెంకన్న (60) గారు మరణించగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే వార్డు సభ్యుడు మారబోయిన సదానందం గారి తల్లి సూరమ్మ, అదే గ్రామానికి చెందిన వెల్దండి ఈశ్వరమ్మ, గడ్డం కట్టమల్లు గార్లు మరణించగా వారి చిత్ర పటాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం ముప్పారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ నాయకులతో సమావేశం అయ్యారు. గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై వారితో చర్చించారు. రెండో విడతలో ముప్పారం గ్రామానికి 60ఇందిరమ్మ ఇండ్లుమంజూరు చేస్తానని తెలిపారు. ముప్పారం నుండి దేవునూరు వెళ్లే రోడ్డు గ్రామ పరిధి వరకు కుడా ద్వారా డబుల్ లైన్ సిసి రోడ్డు మంజూరు చేస్తానని అన్నారు. గౌడ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి 10లక్షలు, కుర్మ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి 5లక్షలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. త్వరలోనే స్మశాన వాటికకు ప్రహరీ గోడ మంజూరు చేస్తానని తెలిపారు. కార్యక్రమాలలో స్థానిక సర్పంచ్ గుంటిపల్లి రేణుక వెంకట్, వార్డు సభ్యులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మెగా ఉచిత వైద్య శిబిరం ప్రారంభించిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

- ప్రజలకు స్వయంగా బీపీ చెక్ చేసి మందులు అందజేసిన ఎంపీ



**ధర్మసాగర్, మార్చి22( ప్రజాజ్యోతి )** ధర్మసాగర్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆదివారం కూరపాటి ఫౌండేషన్ ట్రస్ట్ సహకారంతో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. మరోసారి తన వైద్య వృత్తిని స్మరింపజేస్తూ, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య శిబిరానికి వచ్చిన ప్రజలతో నేరుగా మమేకమై వారికి బీపీ చెక్ చేసి, వైద్య రిపోర్టులను పరిశీలించి, అవసరమైన మందులను స్వయంగా అందజేశారు. ప్రజల ఆరోగ్య పరిస్థితులను ఆత్మీయంగా అడిగి తెలుసుకుంటూ సేవాభావంతో వ్యవహరించడం అక్కడ అందరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, వైద్యం అనేది వ్యాపారం కాకుండా మానవతా దృక్పథంతో చూడాల్సిన రంగమని వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య అన్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించడంలో స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయని పేర్కొన్నారు. సేవా భావనతో కూరపాటి ఫౌండేషన్ ట్రస్ట్ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వాహకులను ప్రత్యేకంగా ఎంపీ అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాచర్ల జ్యోతి ఏలియా, ఉప సర్పంచ్ కొమురమ్మ, సాయిపేట సర్పంచ్ లక్ష్మి, కాంగ్రెస్మండల అధ్యక్షులు గుర్రపు ప్రసాద్, కూరపాటి ట్రస్ట్ చైర్మన్ కూరపాటి రమేష్, డాక్టర్ సుస్మిత, ఇతర వైద్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భద్రకాళీ దేవస్థానంలో వసంత నవరాత్రి ఉత్సవాలు





**హనుమకొండ మార్చి 22(ప్రజా జ్యోతి)** చారిత్రక ప్రఖ్యాతిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానం లో జరుగుతున్న వసంత నవరాత్రి మహోత్సవాలు నాల్గవ రోజుకు చేరుకున్నాయి.నాల్గవ రోజు (ఆదివారం) సందర్భంగా ఉదయం సుప్రభాత సేవ, నిత్యాహ్నికం నిర్వహించిన అనంతరం కల్పోక్త విధానంలో విశేష జప, హోమ, ఆర్చన, అభిషేక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం అమ్మవారికి లక్ష గులాబీ పుష్పాలతో లక్షపుష్పార్చన నిర్వహించి నివేదనలు సమర్పించి భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు.ఈ ప్రత్యేక లక్షపుష్పార్చన కార్యక్రమానికి కరీంనగర్‌కు చెందిన మైనింగ్ వ్యాపారవేత్తలు డా॥ శ్రీనివాస్ – బాల జననీ దంపతులు ఉభయ దాతలుగా వ్యవహరించారు.ఆదివారం కావడంతో సుదూర ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సత్వర దర్శనం కల్పించేందుకు ఆలయ చైర్మన్ డా॥ బి. శివసుబ్రహ్మణ్యం, ధర్మకర్త తౌనుపునూరి వీరన్నలు పర్యవేక్షణలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.ఈ విషయాన్ని కార్య నిర్వహణాధికారి రామల సునీత తెలిపారు.

## తెలంగాణ పర్యాటక ప్రాచుర్యానికి యూకే ట్రావెల్ రైటర్ సందర్శన





**హనుమకొండ మార్చి 22 (ప్రజా జ్యోతి)** తెలంగాణ పర్యాటక రంగాన్ని అంతర్జాతీయ స్థాయిలో ప్రోత్సహించేందుకు యూకేకు చెందిన ఇంటర్నేషనల్ ట్రావెల్ రైటర్ రాబర్ట్ పార్కర్ ను తెలంగాణ పర్యాటకశాఖ ఆహ్వానించింది. తెలంగాణలోని పర్యాటక, సాంస్కృతిక విశిష్టతలు మరియు స్థానిక వంటకాల వైవిధ్యాన్ని ప్రపంచానికి పరిచయం చేయడమే ఈ సందర్శన లక్ష్యంగా ఉంది.ఈ సందర్భంగా ఆయన చారిత్రక ప్రాధాన్యం గల వేయి స్తంభాల దేవాలయం మరియు వరంగల్ కోట ప్రాంతాలను సందర్శించారు. వరంగల్ కోట పరిసరాలలోని తూర్పు కోట, పడమర కోట, శృంగార బావి, సిరాతోరణం, కుసుమ మహల్ వంటి ప్రదేశాలను క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్శన సందర్భంగా అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ డాక్టర్ కుసుమ సూర్య కిరణ్, కాకతీయుల కళా సంపద వైభవం, చారిత్రక విశిష్టత, పర్యాటక ప్రాముఖ్యతలను ఆయనకు వివరించారు.రాబర్ట్ పార్కర్ తన పర్యటనలో తెలంగాణలోని పర్యాటక ప్రాంతాల ప్రాముఖ్యత, సంస్కృతి, ఆహార వైవిధ్యం (క్విజిన్స్) గురించి అంతర్జాతీయ మ్యాగజిన్లలో వ్యాసాలు రాయనున్నట్లు తెలిపారు. దీని ద్వారా తెలంగాణను గ్లోబల్ టూరిజం మ్యాప్‌పై మరింతగా నిలబెట్టే అవకాశం ఉందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కళ్యాణ్ రేటుకు అభివృద్ధి సంస్థ ప్రతినిధులు, సౌండ్ అండ్ లైట్స్ ఇంచార్జ్ విజయ్, కేంద్ర పురావస్తు శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 'పాదరక్షలు'..లేకుండా దీక్ష చేస్తున్న బీజేపీ కార్యకర్తకు సన్మానం...!

- తెలంగాణాలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రావడమే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడాలి..
- బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి

**సంగెం,మార్చి22(ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా వరంగల్ జిల్లా భారతీయ జనతా పార్టీ గొర్ల కాపరుల సెల్ అధ్యక్షుడు జక్క చేరాలు యాదవ్ సెప్టెంబర్ 17–2025 రోజున చెప్పులు లేకుండా దీక్ష చేపట్టిన విషయం తెలిసిందే..కాగా ఇట్టి విషయం తెలుసుకున్న బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి ఆదివారం రోజున జక్క చేరాలు యాదవ్ ను ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ప్రేమేందర్ రెడ్డి మాట్లాడుతూ. . రాబోయే ఎన్నికలలో తెలంగాణాలో బీజేపీ పార్టీ అధికారంలోకి వస్తదని తెలిపారు.ఎవరు కూడా అధైర్యపడవద్దని పార్టీ కోసం ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పనిచేయాలని సూచించారు.అదేవిధంగా జక్క చేరాలు యాదవ్ కు ఏ ఇబ్బందులు ఉన్న పార్టీ అండగా ఉంటుందని,ఇట్టి విషయాన్ని రాష్ట్ర అధ్యక్షుడి దృష్టికి కూడా తీసుకెళ్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ జికె రాంబాబు,మండల పార్టీ అధ్యక్షుడు దామెరుప్పుల చంద్రమౌళి,తదితరులు పాల్గొన్నారు.



## బాలరామునిగా గరుడవాహనంపై స్వామి వారి వైభవ ఊరేగింపు



**హనుమకొండ మార్చి 22(ప్రజా జ్యోతి)** హనుమకొండలోని చారిత్రిక వేయి స్తంభాల దేవాలయం లో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో నాల్గవ రోజు వేడుకలు భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా విష్ణు ఆలయంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి పాంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారం విశ్వక్సేన పూజ నిర్వహించారు.పురుష సూక్తం, విష్ణు గాయత్రి, విష్ణు సూక్తం, శ్రీ సూక్తం వంటి వేద మంత్రాలతో సమస్త దేవతల ఆవాహన చేసి పూజా కార్యక్రమాలు వైభవంగా సాగాయి. అనంతరం స్వామివారిని బాలరామునిగా అలంకరించి శంఖ, చక్ర, గరుడాది అలంకారాలతో ప్రత్యేకంగా తీర్చిదిద్దారు.మంగళ వాయిద్యాల మధ్య ముత్తైదువుల మంగళహారతులతో బాలరామునిగా అలంకరించిన స్వామివారు గరుడవాహనంపై ఊరేగింపుగా వెలువడగా భక్తులు భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. "జై శ్రీరామ్" నినాదాలతో ఆలయ పరిసరాలు మారుమ్రోగాయి.తదనంతరం యాగశాలలో పంచసూక్త హవనం, వైకుంఠపారిషద హోమం, నైనతేయ హోమం, సుదర్శన హోమం నిర్వహించారు. శ్రీరాముని ఆదర్శ జీవితం, రామ నామ మహిమపై పండితులు వివరించారు. "రమయతి ఇతి రామః" అనే వాక్యంతో రామనామ మహత్యాన్ని వివరించారు.ఈ పూజా కార్యక్రమాలకు ఉభయ దాతలుగా ప్రముఖ వైద్యులు రాహుల్, అక్షిత దంపతులు సేవలందించారు. నిజామాబాద్‌కు చెందిన హనుమాన్ మాలధారులు స్వామివారి ఊరేగింపులో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. చెరుకుపల్లి నరసింహాచార్యులు, శ్రీవాత్సవ్ తదితరులు సేవలు అందించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి డి. అనిల్ కుమార్, ప్రధాన అర్చకులు గంగు ఉపేందర్ శర్మ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసిన సిఐ పులి రమేష్, ఎస్సై అక్కినపల్లి ప్రవీణ్ కుమార్







**ఎల్కతుర్తి మార్చ్ 22 (ప్రజా జ్యోతి )** ఎల్కతుర్తి సర్కిల్ పరిధిలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ఎల్కతుర్తి పోలీసులు ముందడుగు వేశారు. సీఐ పులి రమేష్, ఎస్సై అక్కినపల్లి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రమాదాలకు గురయ్యే ప్రాంతాలను గుర్తించి సమాజా హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. ఆదివారం ఎల్కతుర్తి నుండి కరీంనగర్ రోడ్డు, సిద్దిపేట రోడ్డు, హనుమకొండ రోడ్డు సెంటర్ సర్కిల్ వద్ద రహదారుల ఇరువైపుల హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ బోర్డుల ద్వారా వాహనాదారులు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. సీఐ పులి రమేష్ మాట్లాడుతూ, వాహనాదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని తెలిపారు. వాహనాలకు సంబంధించిన అన్ని డాక్యుమెంట్లు వెంట ఉంచుకోవాలని హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు. ఓకే బైకుపై ముగ్గురు, నలుగురు ప్రయాణించడం ప్రమాదకరమని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని స్పష్టం చేశారు. ఎండాకాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో విద్యార్థులు పరీక్షలు ముగిసిన తరువాత ఎండలో ఎక్కువసేపు తిరగకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. కాకతీయ కాలువలో నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్నందున చిన్న పిల్లలు కాలువ వద్దకు వెళ్లకుండా తల్లిదండ్రులు కట్టుదిట్టమైన పర్యవేక్షణ వహించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ఏర్పాటు చేసిన ఈ హెచ్చరిక బోర్డులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐ పులి రమేష్, ఎస్సై అక్కినపల్లి ప్రవీణ్ కుమార్ తో పాటు పోలీస్ సిబ్బంది అఖిల్, శ్రీనివాస్, పాల్గొన్నారు.

## పేదలకు గ్యాస్ లేదు.. హోటళ్లకు మాత్రం ఫుల్ సప్లై!

- పర్వతగిరిలో ఎల్పీజీ దందా బహిరంగం?



**పర్వతగిరి, మార్చి 22 (ప్రజాజ్యోతి)**తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా డొమెస్టిక్ ఎల్పీజీ గ్యాస్ కొరతతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న సమయంలో, వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలో మాత్రం పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉందని స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇంట్లో వంట చేసుకునేందుకు గ్యాస్ సిలిండర్లు దొరకక మహిళలు కష్టాలు పడుతుంటే, అదే సమయంలో మండల కేంద్రంలోని హోటళ్లు, బిర్యాని సెంటర్లు, టిఫిన్ సెంటర్లు, చిన్న పెద్ద ఆహార దుకాణాల్లో డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లు విచ్చలవిడిగా వినియోగం జరుగుతుండడం అనుమానాలకు తావిస్తోంది. వాణిజ్య అవసరాలకు కమర్షియల్ గ్యాస్ వాడాల్సిన చోట, డొమెస్టిక్ గ్యాస్ వినియోగం ఏ మేరకు జరుగుతోంది? అధికారుల పర్యవేక్షణ ఎక్కడుంది? గ్యాస్ ఏజెన్సీలు ఎవరి ఒత్తిడికి లోనవుతున్నాయి? అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.స్థానికుల ఆరోపణల ప్రకారం, కొందరు వ్యాపారులు తక్కువ ధరలో లభించే డొమెస్టిక్ సిలిండర్లను పెద్ద ఎత్తున సేకరించి, వాటిని హోటళ్లలో వినియోగిస్తున్నారని చెబుతున్నారు. దీనివల్ల నిజంగా అవసరమైన గృహ వినియోగదారులకు గ్యాస్ అందకుండా తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పేదల హక్కులను దోచుకుంటూ వ్యాపారాలు నడపడం న్యాయమా? అంటూ మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి డొమెస్టిక్ గ్యాస్ దుర్వినియోగంపై దర్యాప్తు చేయాలని,వాణిజ్య అవసరాలకు కమర్షియల్ గ్యాస్ తప్పనిసరి చేయాలని,బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## నిబంధనలు పాటించకుండా ఎయిర్టెల్ నెట్వర్క్ కేబుల్ తవ్వకాల పట్ల ఆగ్రహం

- మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీ లక్ష్మి రామానంద్



**నర్సంపేట మార్చి 22 (ప్రజా జ్యోతి )** నర్సంపేట ఎయిర్టెల్ నెట్వర్క్ తవ్వకాల పట్ల పైప్ లైన్ లీకేజ్ తో నీటి అంతరాయం,నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ మెయిన్ రోడ్డు,ద్వారక పేట మెయిన్ రోడ్డు నందు ఎలాంటి అనుమతులు లేకుండా ఎయిర్టెల్ నెట్వర్క్ వారు భారీ వైబ్రేటర్ మిషన్ వాహనంతో కేబుల్స్ వేసేందుకు తవ్వకాలు జరపడం జరిగింది.అనుమతి లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా రోడ్లను తవ్వడం వల్ల వాటర్ పైప్లైన్ పలిగిపోవడంతో వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.మున్సిపాలిటీ నుండి సరైన అనుమతి తీసుకోకుండా రాత్రికి రాత్రే తవ్వకాలు జరపడం సరైనది కాదు అంటూ మండిపడ్డారు.పగిలిన పైప్ లైన్లను వెంటనే మరమ్మతులు చేసి ప్రజలకు నీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.నిబంధనలు ఉల్లంఘించి తవ్వకాలు జరిపిన ఎయిర్టెల్ నెట్వర్క్ యాజమాన్యంపై మున్సిపల్ చైర్ పర్సన్ పోలీసులకు ఫిర్యాదు చేసి..వారిపై పల్లు సెక్షన్ల కింద కేసులు నమోదు చేయించడం జరిగింది.ఇకముందు మిషన్లతో తవ్వకాలు జరపకూడదని..ప్రవేట్ సిబ్బంది చేతే పనులు చేయించాలని వారు హెచ్చరించారు.రేపటిలోగా దెబ్బతిన్న పైప్‌లైన్లకు మరమ్మతులు పూర్తి చేయించి నీటి సరఫరాను పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్స్ బీరం భరత్ రెడ్డి,హనుమకొండ శ్రీధర్, బాణాల ప్రసన్న శ్రీనివాస్, పొన్నాల మనీషా ప్రకాష్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాట ప్రభాకర్,కీసర వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు మెరుగు కిరణ్,ఉప్పుల శాలూమ్, దేవోజ్ హేమంత్, చీకటి శివమణి,మున్సిపల్ టౌన్ వాటర్ లైన్ ఇంచార్జ కాట శ్రీను, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుకను ఉచితంగా అందజేస్తాం..

- పేదల సంక్షేమమే లక్ష్యం ఎమ్మెల్యే నాగ రాజు
- దేవిలాల్ తండాలో ఇందిరమ్మ ఇండ్లకు భూమిపూజ..
- అర్హులందరికీ ఇళ్ల మంజూరు హామీ



**పర్వతగిరి, మార్చి 22 (ప్రజాజ్యోతి)** మండలం పరిధిలోని పర్వతగిరి గ్రామ పంచాయతీకి చెందిన దేవిలాల్ తండాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగ రాజు, లబ్ధిదారు లావుడ్య మంగమ్మ–రాములు ఇంటి నిర్మాణం కోసం ముగ్గు పోసి, కొబ్బరికాయ కొట్టి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. పేదలకు సొంత ఇంటి కలను నెరవేర్చడం ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు విడతల వారీగా సుమారు రూ.5 లక్షల వరకు ఆర్థిక సహాయం అందజేయబడుతుందని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల మేరకు నిర్ణీత కాల వ్యవధిలో ఇండ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలని లబ్ధిదారులకు సూచించారు. ఇల్లు నిర్మించుకోలేని వారికి ఒక కంపెనీతో మాట్లాడి సహాయం అందించే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుకను ఉచితంగా అందజేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. మహిళా సంఘాల ద్వారా రుణాలు పొందే అవకాశముందని, ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని సొంత ఇంటి కలను సాకారం చేసుకోవాలని సూచించారు. సంక్షేమ పథకాల లబ్ధిదారులు ఎవరికి ఒక్క రూపాయి కూడా ఇవ్వవద్దని ఎమ్మెల్యే స్పష్టంగా హెచ్చరించారు. ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి గ్రామంలో అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి గ్రామ సర్పంచ్ చిదురు శంకర్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కూసం రామచందర్, మండల పార్టీ అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఏనుగల్ గ్రామం నుంచి సిద్దిపేట రైతు ఉత్సవాలకు ఘన ప్రారంభం



**పర్వతగిరి, మార్చి 22 (ప్రజాజ్యోతి )**పర్వతగిరి మండలం ఏనుగల్ గ్రామంలో ప్రజపాలన కార్యక్రమంలో భాగంగా సిద్దిపేటలో నిర్వహించబడుతున్నరైతు ఉత్సవాలకు బయలుదేరే బస్సుకు ఘనంగా ప్రారంభం లభించింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ తొర్రి పద్మకుమార్ యాదవ్ టెంకాయ కొట్టి బస్సును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు, సీఏలు (కృషి సహాయకులు), మహిళా రైతులు ఉత్సాహంగా పాల్గొన్నారు. రైతుల అభివృద్ధి, ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన పెంపొందించుకోవడం కోసం ఈ ఉత్సవాలు ఎంతో ఉపయోగపడతాయని పాల్గొన్న వారు తెలిపారు.సిద్దిపేటలో జరిగే రైతు ఉత్సవాల ద్వారా కొత్త సాంకేతిక పరిజ్ఞానం, పంటల నిర్వహణలో నూతన విధానాలు తెలుసుకుని గ్రామాభివృద్ధికి తోడ్పడతామని రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఎల్లమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎస్ఆర్ఆర్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి

**రాయపర్తి మార్చి 22 ప్రజా జ్యోతి** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం తిర్మలయాపల్లి గ్రామంలోనిరుపేద కుటుంబనికి చెందిన భాషబోయిన ఎల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా, ఆదివారం వారి కుటుంబ సభ్యులను రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు పరామర్శించి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం, ఆయిల్ క్యాన్ ను సహాయం చేసిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ సహాయంను వారి కుటుంబ సభ్యులకు అందించిన స్థానిక సర్పంచ్ బరిగేలా బాబు, మాజీ సర్పంచ్ లు గజావెల్లి ప్రసాద్, వశపాక కుమారస్వామి ఉప సర్పంచ్ బక్క ఎల్లయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు దోకుడు దేవేందర్, పార్టీ ముఖ్య నాయకులు గుడి మైబ్ రెడ్డి, దోకుడు సొమెందర్, దోమల నవీన్, చిన్న యాకయ్య, బసబోయిన ఎల్లయ్య, యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.



## అంకెల గారడీ బడ్జెట్.. బిఆర్ఎస్ విమర్శలు



**పర్వతగిరి, మార్చి 22 (ప్రజాజ్యోతి )**కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధాలతో ప్రజలను మభ్యపెడుతోందని బిఆర్ఎస్ పార్టీ పర్వతగిరి మండల అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వరరావు ఆరోపించారు. ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అప్పులపై తప్పుడు అంకెలు చెబుతున్నారని విమర్శించారు. సంక్షేమ పథకాల అమల్లో ప్రభుత్వం విఫలమైందన్నారు. మాజీ పిఏసిఎస్ చైర్మన్ మనోజ్ గౌడ్ మాట్లాడుతూ "ఆరు గ్యారెంటీలు" అమలు కాలేదని, బడ్జెట్ అంకెల మాయాజాలమని పేర్కొన్నారు. సర్పంచ్ ఎర్పుల శ్రీనివాస్ మండలంలో కాంగ్రెస్ సర్పంచ్‌లకే ఎన్ఆర్జీఎస్ నిధులు కేటాయిస్తున్నారని ఆరోపించారు. అన్ని గ్రామాలకు నిధులు ఇవ్వకపోతే ఆందోళన చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఈ సమావేశంలో జిల్లా ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ జితేందర్ రెడ్డి, మాజీ డైరెక్టర్లు బొయినపల్లి యుగేందర్ రావు,పట్టాపురం యాకాంతం గౌడ్,జిల్లా నాయకులు చీమల బిక్షపతి, మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు, టౌన్ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, యూత్ నాయకులు బోట్ల మధు, మాజీ ఉపసర్పంచ్ బొమ్మెర లింగమూర్తి, వార్డు సభ్యులు చిరుత విజయ్, దోమ్మటి రాజు తదితరులు పాల్గొన్నారు.

## జనగణన సిబ్బందికి సరైన శిక్షణ అవసరం

- కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్ , మార్చి 22(ప్రజా జ్యోతి ):**నగరంలోని బొల్లికుంట వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాల సమావేశ మందిరం (కంప్యూటర్ ల్యాబ్)లో ఆదివారం ప్రిన్సిపల్ సెన్సస్ అధికారి హోదాలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జనగణన–2027 నిర్వహణపై మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఛార్జ్ సెన్సస్ క్లర్కులు మరియు టెక్నికల్ అసిస్టెంట్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని, జనగణన ప్రక్రియపై పూర్తి అవగాహనతో బాధ్యతగా విధులు నిర్వహించాలని సూచించారు. జనగణన ద్వారా ప్రభుత్వానికి అవసరమైన ఖచ్చితమైన గణాంకాలు అందుతాయని, అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ప్రతి ఇంటిని సందర్శించి సరైన వివరాలను సేకరించడం సిబ్బందిపై ఉన్న ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న సిబ్బందికి విధివిధానాలపై సమగ్రంగా అవగాహన కల్పించినట్లు తెలిపారు. విధుల్లో నిబద్ధతతో పనిచేసి జనగణన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా సెన్సస్ అధికారి (డీఆర్ఓ) విజయలక్ష్మి, ముఖ్య ప్రణాళిక అధికారి చంద్రకళ, వరంగల్ ఆర్డీఓ సుమ, ఖిలా వరంగల్ తహసీల్దార్ ఇక్బాల్, సంబంధిత అధికారులు (ఎంపీఎస్‌వోలు), టెక్నికల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లంతకుంట రామయ్య కు గోటి తలంబ్రాలు అందించిన శ్రీ రామదాసు భక్తమండలి





**గణపురం ప్రజాజ్యోతి మర్చి 22** ఇల్లంతకుంట దేవాలయంలో ఆదివారం శ్రీరామదాసు భక్త మండలి చెల్పూర్ వారు ఈనెలలో 27/03/ 2026 శ్రీరామనవమి సందర్భంగా ఇల్లంతకుంట దేవాలయంలో జరగబోయే సీతారామచంద్ర కళ్యాణ మహోత్సవం కొరకు కోటి గోటి తలంబ్రాలు సమర్పించారు.శ్రీ రామదాసు భక్త మండలి చెల్పూర్ వారు అత్యంత భక్తిశ్రద్ధలతో పూర్తి సేంద్రియ పద్ధతిలో పలుమార్లు పూజలు జరిపి పండించిన వరి ధాన్యాన్ని భక్తులతో అత్యంత నియమ నిష్ఠలతో గోటితో ఒలిపించి గత పది సంవత్సరాలుగా ఇల్లంతకుంట సీతారాముల కల్యాణానికి గోటి తలంబ్రాలు సమర్పిస్తున్నారు.ఆ రామయ్య సేవలో ఈసారి ఇల్లంతకుంట ఆలయ చైర్మన్ సమక్షంలో ఆలయ వేద పండితులకు తలంబ్రాలు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో శ్రీ రామదాసు భక్త మండలి సభ్యులు రామదాసు తిరుపతి రేగూరి కిరణ్ రెడ్డి అంకిరెడ్డి రవి బైరగాని జైపాల్ వేణు సింగ్ రంగాచారి అన్నపూర్ణ ఆర్యవైశ్య సేవా సంస్థాన్ సభ్యులు కండెం వేణు కాసం నగేష్ పద్మజ జ్యోతి పద్మ సువర్ణ పాల్గొన్నారు

# ఇంటర్నేషనల్ పారా అథ్లెటిక్ ఛాంపియన్ జీవంజీ దీప్తి స్వగ్రామంలో సంబరాలు..




**పర్వతగిరి, మార్చి 22 (ప్రజాజ్యోతి)** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కల్లెడ గ్రామానికి చెందిన ఇంటర్నేషనల్ పారా అథ్లెటిక్ ఛాంపియన్ జీవంజీ దీప్తి మరోసారి దేశ గౌరవాన్ని పెంచారు. ఒడిశా రాష్ట్ర రాజధాని భువనేశ్వర్‌లో నిర్వహించిన 24వ జాతీయ పారా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ 2026లో ఆమె పరుగు పందెంలో అద్భుత ప్రతిభ కనబరిచి బంగారు పతకం సాధించారు. 57.75 సెకన్లలో నిర్ణీత గమ్యాన్ని చేరుకొని రాష్ట్రానికి గోల్డ్ మెడల్ అందించారు. శనివారం కళింగ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో దీప్తి పతకాన్ని అందుకున్నారు. ఈ విజయాన్ని పురస్కరించుకుని ఆమె స్వగ్రామం కల్లెడలో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. స్థానిక సర్పంచ్ తక్కలపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామంలో ఘనంగా విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. గ్రామ వీధులన్నీ జెండాలు, బ్యానర్లతో కళకళలాడాయి. దీప్తి సాధించిన విజయం గ్రామానికే కాకుండా దేశానికే గర్వకారణమని స్థానికులు కొనియాడారు. గతంలో కూడా అంతర్జాతీయ స్థాయిలో తన ప్రతిభను చాటిన ఆమెపై గ్రామస్తులు ప్రశంసలు కురిపించారు. దీప్తి తల్లిదండ్రులను గ్రామస్థులు కలిసి అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో ఒలింపిక్స్‌లో కూడా బంగారు పతకం సాధించి దేశానికి మరింత కీర్తి తీసుకురావాలని గ్రామస్తులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# లైసెన్స్ సర్వేయర్ల నియామకాల్లో ఆలస్యం

- రైతులకు అన్యాయం
- ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కండె రవి



**గణపురం ప్రజాజ్యోతి మార్చి 22** లైసెన్స్ సర్వేయర్ల నియామకాల్లో ఆలస్యం వల్ల రైతులకు అన్యాయం జరుగుతుందని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కండె రవి అన్నారు. గణపురం మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కండె రవి రాష్ట్ర ప్రభుత్వం తీరుపై నిరసన వ్యక్తం చేశారు. భూభారతి చట్టం ద్వారా రైతుల భూ సమస్యలు పరిష్కరిస్తామని చెప్పిన ప్రభుత్వం అమలులో విఫలమైందని అన్నారు.జిల్లాలో సుమారు 200 మంది లైసెన్స్ సర్వేయర్లకు శిక్షణ ఇచ్చి, 170 మందిని ఎంపిక చేసినప్పటికీ ఇప్పటివరకు విధుల్లోకి తీసుకోలేదని విమర్శించారు. ప్రతి గ్రామానికి ఇద్దరు సర్వేయర్లను నియమించి సర్వే పూర్తి చేస్తే రూ.40 వేల పారితోషకం ఇస్తామని ప్రకటించినా, ఆ ప్రక్రియ ముందుకు సాగడం లేదన్నారు.ప్రభుత్వం చిత్తశుద్ధి లేక కాలయాపన చేస్తోందని, దీనివల్ల రైతులకు పట్టాలు అందకపోవడం, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లేకపోవడం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రెవెన్యూ శాఖ గత తప్పిదాల వల్ల నిజమైన రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.తక్షణమే లైసెన్స్ సర్వేయర్లను విధుల్లోకి తీసుకుని రైతులకు పట్టాలు అందించాలని, రానున్న ఎన్నికల్లో యువత, రైతులు కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

# మార్కండేయ పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సాయం



**గణపురం ప్రజాజ్యోతి మార్చి 22** శ్రీ మార్కండేయ పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో సంఘ సభ్యుడు కూషణ జగన్నాథం ఇటీవల మృతి చెందగా తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ, ఆయన కుటుంబానికి ఆదివారం ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ, జగన్నాథం మరణం సంఘానికి తీరని లోటని పేర్కొన్నారు. ఇలాంటి క్లిష్ట సమయంలో ఆయన కుటుంబానికి అండగా నిలవడం ప్రతి సభ్యుని బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ మార్కండేయ పద్మశాలి సంఘం అధ్యక్షులు దుంప నర్సయ్యతో పాటు బూర ప్రవీణ్, చెలిమల రాజేందర్, దుంప రమేష్, దుంప సారయ్య, దుంప రాజమౌళి, సామల సుధాకర్, మోత్కూరు రవి, రెబ్బ చంద్రయ్య, రెబ్బ శ్రీనివాస్, రెబ్బ శ్రీకాంత్, కూరపాటి బిక్షపతి, షలిమల సతీష్, బాలకృష్ణ పాల్గొన్నారు.

# సొంత నిధులతో వాటర్ ప్లాంట్ మాజీ జడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి



**లింగాల గణపురం, మార్చి, 22 (ప్రజాజ్యోతి):** మండలం గుమ్మడివెల్లి గ్రామం ఎస్సి కాలనిలో గత సర్పంచ్ ఎన్నికల్లో కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు ఆముదల సుమలత ని గెలిపిస్తే కాలనీ వాసులకు సొంత నిధులతో త్రాగునిటీ సమస్యను తీర్చడానికి ప్లాంట్ ని ఏర్పాటు చేస్తానని మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా హామీ ఇచ్చారు నేడు నేడు స్టేషన్ గన్ పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి చేతుల మీదగా ప్రారంభించారు ఈ సందర్భంగా కాలనీవాసులు కాలనీ వాసులు ఇచ్చిన మాటను నిలబెట్టుకొన్న మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, మార్కెట్ వైస్ చైర్మన్ కొల్లూరి శివ కుమార్ , గ్రామ సర్పంచ్ ఆముదల సుమలత రమేష్ పలు గ్రామాల సర్పంచులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తరిగొప్పుల కేజీబీవీ ని ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

- ఆహార నాణ్యతలో రాజీ లేదు – కేజీబీవీలో హెచ్చరిక



**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 22 (ప్రజాజ్యోతి) :** విద్యార్థులకు అందించే ఆహారంలో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, ఎటువంటి రాజీ లేదని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హెచ్చరించారు. జిల్లాలోని తరిగొప్పుల మండల పరిధిలో గల కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదివారం ఆకస్మికంగా సందర్శించి, తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యతను స్వయంగా పరిశీలించారు. గుడ్ల నాణ్యతను నీటిలో వేసి పరీక్షించి, సరైన ప్రమాణాలు పాటిస్తున్నారా? అని పర్యవేక్షించారు. అలాగే పప్పులు, బియ్యం, ఇతర నిత్యావసర సరుకుల నాణ్యతను తనిఖీ చేసి, మెరుగైన ప్రమాణాలను పాటించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. విద్యార్థులకు ఇచ్చే అరటి పండ్లను తూకం వేసి, తగిన పరిమాణంలో ఇస్తున్నారా అని పరిశీలించారు. వంట గదిలో ఉడికించిన అన్నం, కూరల నాణ్యతను క్షుణ్ణంగా పరిశీలించి, శుచిరుచికరమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని, పాఠశాల పరిసరాల్లో పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. గ్యాస్ సిలిండర్ సరఫరాలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.ఈ నేపథ్యంలో పదో తరగతి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. సోమవారం జరిగే ఇంగ్లీష్ పరీక్షకు ప్రణాళికతో సన్నద్ధం కావాలని సూచించారు. పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరచాలని ప్రోత్సహిస్తూ, విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ తెలిపారు. ఈ పరిశీలనలో ఇంగ్లీష్ సీఆర్టి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# శాలివాహన జయంతి ఉత్సాహాలను ఘనంగా నిర్వహించారు



**పాలకుర్తి మార్చి 22/ ప్రజా జ్యోతి** మండలంలోని గూడూరు గ్రామ అంబేద్కర్ చౌరస్తాలో తొలి తెలుగు మహా చక్రవర్తి, భారతదేశాన్ని ఏలిన శాలివాహన శకం సృష్టికర్త శాలివాహన ప్రజాపతి మహారాజ్ 1948వ జయంతి ని ఆదివారం వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాలివాహన సంఘం గౌరవ అధ్యక్షుడు శ్రీ రాజారావు ఎల్లయ్య ప్రజా పతి, అధ్యక్షుడు నాంపల్లి భగత్ కుమార్ ప్రజాపతి, ఉప్పునూతుల రమేష్ ప్రజా పతి, యాదగిరి ప్రజాపతి, స్వామి ప్రజాపతి, పుల్లయ్య ప్రజాపతి, రాజు ప్రజాపతి, వెంకటేష్ ప్రజాపతి, నర్సయ్య ప్రజాపతి, రక్షిత్ ప్రజాపతి పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారాన్ని సద్వినియోగం చేసుకోండి

**ప్రజాజ్యోతి –మొగుళ్లపల్లి (మార్చి 22)** తెలంగాణ రాష్ట్ర విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోవాలని ఏ. ఈ. సంజయ్ తెలిపారు.వరంగల్ వారు సోమవారం రోజున ఉదయం 10:30 నుండి మ: 01:00 గం వరకు టేకుమట్లలోని రైతు వేదిక ఆవరణలో విద్యుత్ వినియోగదారుల, విద్యుత్ సమస్యలను ముఖాముఖి ద్వారా తెలుసుకొని ఫిర్యాదును నమోదు చేసుకొని పరిష్కరిస్తారు. కావున ఈ అవకాశాన్ని విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఏ ఈ కోరారు.

## శ్రీరామ నవమి వార్షిక ఉత్సవాలకు అధికారులతో సమీక్ష సమావేశం

- ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి



**పాలకుర్తి మార్చి22/ ప్రజా జ్యోతి /** మండలంలోని వల్మిడి శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవస్థానం అధికారు లు, నూతన కమిటీ సభ్యులతో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించు కొని ఆదివారం మండల కేంద్రం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో యశస్విని రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ నెల 27న జరిగే శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా, భక్తి శ్రద్ధలతో నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పక్కాగా చేయాలని అధికారులకు సూచించారు. ఆలయ పరిసరాల శుభ్రత, విద్యుత్ దీపాలంకరణ, తాగునీరు, భక్తులకు సౌకర్యవంతమైన క్యూలైన్ వ్యవస్థ, పార్కింగ్ సదుపాయం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టిసారించాలని తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా ఉండాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. వైద్య శిబిరాలు, అత్యవసర సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసు కోవాలని తెలిపారు. అనంతరం శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి బ్రహ్మోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో అధి కారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కులం పేరుతో దూషించి భౌతికంగా దాడి చేసిన వారిపై ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

- రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం యాదాద్రి జోన్ కోర్డినేటర్ జెర్రిపోతుల ఉపేందర్



**పాలకుర్తి, మార్చి 22/ ప్రజా జ్యోతి /** మండలం లోని మంచుప్పుల గ్రామ ఎస్సి మాదిగ వార్డు సభ్యుడి పైన జరిగిన దాడిని ఖండిస్తూ తెలంగాణ రాష్ట్రం అంబేద్కర్ యువజన సంఘం, వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిజనిర్ధారణ కమిటీ ఆదివారం గ్రామంలో పర్యటించింది. ఎస్సి మాదిగ వార్డు సభ్యుడు గోగుల సంపత్ కుమార్ పై ఫిబ్రవరి 11 న పాత గ్రామపంచాయతీ ఆవరణంలో గ్రామ సర్పంచ్ భర్త బోలగాల శ్రీనివాస్ ఉపసర్పంచ్ ఉప్పలయ్య, జంగిలి సమ్మయ్య, చీలూరి శ్రీనివాస్ లు కులం పేరుతో దూషించి భౌతికంగా దాడి చేసిన సంఘటన లో గ్రామంలో ని పలువురు సాక్షులను కలిసి వారి నుండి సమాచారం తీసుకున్నారు. గోగుల సంపత్ కుమార్‌ను కులం పేరుతో సర్పంచ్ భర్త దూషించి నట్టు నిజ నిర్ధారణ కమిటీ పరిశీలన తెలిందని తెల్పిచెప్పారు. అనంతరం జెరిపోతుల ఉపేందర్ మాట్లాడుతూ మంచుప్పుల సర్పంచ్ భర్త, ఉపసర్పంచ్ ల పైన ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, బాధితుడు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసి 40 రోజులు దాటిన ఇప్పటి వరకు కేసు నమోదు చేయకపోవడం ఎస్ఐ నిర్లక్ష్యానికి నిదర్శనమని ఇప్పటికైన పోలీస్ లు నిందితుల పైన ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలిని డిమాండ్ చేశారు. లేని పక్షం లో రాష్ట్ర, జాతీయ ఎస్సి, ఎస్టీ కమిషన్ దృష్టికి తీసుకు పోయి, బాధితుడికి న్యాయం జరిగే వరకు అంబేద్కర్ యువజన సంఘం అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమం లో సీనియర్ జర్నలిస్ట్, బాలల హక్కుల సంరక్షణ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఎడవెల్లి సోము, స్థానిక వార్డు సభ్యులు గోలి ప్రవీణ్ రెడ్డి, పడమటింటి భాస్కర్, ఉదరి యాకన్నా, మాజీ వార్డు సభ్యులు భువండ్ల రాములు, ముదిరాజ్ సొసైటీ అధ్యక్షులు జోడు సోమన్న, ఉదరి సుధాకర్, యూత్ అధ్యక్షులు గదం మధు, కాకర్ల యాకన్నా, మైనారిటీ అధ్యక్షులు ఎస్కె పాషా తదితరులు పాల్గొన్నారు.

# జనగణన ప్రక్రియలో ఖచ్చితత్వం కీలకం

- మూడు రోజుల పాటు టెక్నికల్ అసిస్టెంట్లకు శిక్షణ కార్యక్రమం
- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**జనగామ జిల్లా ప్రతినిధి మార్చి 22 (ప్రజాజ్యోతి) :** జనగణన – 2027 ఫేస్ – 1 గృహాల జాబితా, గృహ గణన నిర్వహణలో భాగంగా నూతనంగా ఎంపికైన టెక్నికల్ అసిస్టెంట్లు, జనాభా లెక్కల ఛార్జ్ క్లర్క్ లకు ఆదివారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరై, నూతనంగా ఎంపికైన వారికి పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జనగణన – 2027 ఫేస్ – 1 గృహాల జాబితా, గృహ గణన (హెచ్ ఎల్ ఓ) కింద టెక్నికల్ అసిస్టెంట్, జనాభా లెక్కల ఛార్జ్ క్లర్క్ లకు శిక్షణ కార్యక్రమం ఆదివారం నుంచి మూడు రోజుల (22 నుంచి 24) పాటు ఉంటుందని పేర్కొన్నారు. జన గణన దేశ అభివృద్ధికి ముఖ్యమైన ప్రాథమిక సమాచార సేకరణ ప్రక్రియ అని తెలిపారు. ప్రతి వివరాన్ని ఖచ్చితంగా నమోదు చేసే విధానాన్ని, అలాగే టెక్నికల్ అసిస్టెంట్లు సాంకేతిక పరికరాల వినియోగంపై పూర్తి అవగాహన కల్పించాలని, డేటా సేకరణలో పారదర్శకతపై, ఇతర వివరాలపై మీరందరూ ఈ శిక్షణలో ప్రతి అంశాన్ని నిశితంగా వినాలని, బాగా నేర్చుకోవాలని ఆకాంక్షిస్తూ, శుభాకాంక్షలతో ప్రోత్సహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సీపీఓ చిన కోట్యా నాయక్, శిక్షకులు రవి నాయక్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వానికి ప్రజల దీవెనలు ఉండాలి

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**ప్రజాజ్యోతి -మొగుళ్ళ పల్లి (మార్చి 22)** పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అందిస్తూ గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూన్నా ప్రజా ప్రభుత్వానికి ప్రజల దీవెనలు ఉండాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని రైతు వేదికలో పలు గ్రామాలకు చెందిన 56 మంది లబ్ధిదారులకు సి ఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. గ్రామాల అభివృద్ధి ప్రజల సంక్షేమ ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలు కుట్రలను ప్రజలు తిట్టికొట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు సునీత, స్థానిక సర్పంచ్ చాట్ల విజయ రవీందర్, ఆర్ ఐ శివరామకృష్ణ, చిట్యాల మార్కెట్ వైస్ చైర్మన్ రఫీ, సొసైటీ మాజీ చైర్మన్లు సంపెల్లి నరసింగరావు, పోలేని లింగారావు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి నడిగోటి రాము, జిల్లా నాయకుడు తక్కళ్లపల్లి రాజు, కోటంచ దేవస్థానం డైరెక్టర్ మండ రవీందర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి సుదర్శన్ గౌడ్, టౌన్ అధ్యక్షుడు క్యాతరాజు రమేష్, ఉపసర్పంచ్ ఎర్రబెల్లి హిమాబిందు కోటేశ్వరరావు, పలు గ్రామాల తాజా మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ముత్యాల తలంబ్రాలతో భక్తి ఉత్సాహం

- ఘనంగా ఊరేగింపు



**ఏటూర్ నాగారం మార్చి 22 ప్రజా జ్యోతి** భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకుని ముత్యాల తలంబ్రాల ఊరేగింపు భక్తి పారవశ్యంతో ఘనంగా నిర్వహించారు. భద్రాచలం నుండి మహిళలు, రామాలయం కమిటీ సభ్యులు కలిసి ఆదివారం సంప్రదాయబద్ధంగా ముత్యాల తలంబ్రాలను తీసుకుని డీజే సప్పుల నడుమ ఉత్సాహంగా ఊరేగింపుగా తీసుకువచ్చారు. ఈ సందర్భంగా భక్తులు "జై శ్రీరామ్" నినాదాలతో మారుమోగించారు. మహిళలు మంగళహారతులు పట్టుకుని, సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఊరేగింపు గ్రామంలోని ప్రధాన వీధుల గుండా కొనసాగి, భక్తులందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో అర్చకులు ఎల్లప్రగడ నాగేశ్వరావు శర్మ, ఇతర అర్చకులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఏర్పాట్లు భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచాయి.

## ప్రతి ఎకరాకు నీరు అందిస్తాం

- దేవాదుల నీటితో నిండిన చెరువు వద్ద గోదావరి జలాలకు పూజలు చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**లింగాల గణపురం, మార్చ్ 22 (ప్రజాజ్యోతి):** దేవాదుల ఎత్తిపోతల పథకం ద్వారా లింగాల గణపురం మండలంలోని ప్రతి ఎకరానికి రెండు పంటలకు సాగు నీరు అందించే బాధ్యత నాదని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హామీ ఇచ్చారు మండలంలోని రామచంద్రాగూడెం గ్రామంలో మొట్ట మొదటిసారిగా దేవాదుల నీటితో నిండిన చెరువును ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు సందర్శించారు. ఈ సందర్భంగా గోదావరి జలాలతో నిండిన చెరువు వద్ద పులు, పసుపు, కుంకుమలతో ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక రైతులతో ముఖాముఖీ కాలువల ద్వారా సాగు నీరు ఎక్కడివరకు అందుతుంది, కాలువలలో మారమ్మత్తు పనులు ఏమైనా ఉన్నాయా, సాగు నీరు అందని ప్రాంతాలలో సాగు నీరు అందించేందుకు ఏమైనా సమస్యలు ఉన్నాయా అనే విషయాలపై రైతులతో చర్చించారు. ఈ యాసంగిలో ఒక్క ఎకరం కూడా ఎండిపోనివ్వని స్పష్టం చేశారు. రైతుల పంటలు కోతకు వచ్చే వరకు సాగు నీరు అందిస్తానని హామీ ఇచ్చారు. ఇంకా సాగు నీరు అందని ప్రాంతాలకు వచ్చే వర్షాకాలం లో సాగు నీరు అందించే విధంగా చర్యలు చేపడుతనని తెలిపారు. రామచంద్రాగూడెం గ్రామానికి రెండవ విడతలో 10ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తానని అలాగే నూతన గ్రామ పంచాయతీ భవనం మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామ మహిళలు బతుకమ్మ ఆడుకోవడానికి పాలకేంద్రం వద్ద సిసి ప్లాట్ ఫామ్ ఏర్పాటు చేస్తానని అన్నారు.. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్లారెడ్డి, మాజీ జెడ్పీటిసి గుడి వంశీధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు శివ కుమార్, వివిధ గ్రామాల సర్పంచులు, మండల నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు, రైతులు

## స్నేహితుని కుటుంబానికి చేయూత



**ప్రజాజ్యోతి -మొగుళ్లపల్లి (మార్చి 22):** మండలంలోని కొరికిశాల గ్రామానికి చెందిన సుకినే దేవారావు ఇటీవలే తన వ్యవసాయ బావి వద్ద క్రేన్ ప్రమాదంలో మృతి చెందారు. తన తోటి చదువుకున్న మిత్రులు ఆదివారం దేవారావు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారి కుటుంబానికి 22,000/నగదు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో టెన్త్ క్లాస్ మిత్రులు పాల్గొన్నారు.

# ఆరోగ్యమే మహాభాగ్యం"..ఆ భాగ్యాన్ని పేదలకు చేరువ చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రథమ కర్తవ్యం...!

- పార్టీలకు అతీతంగా లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు
- ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం లక్ష్యం
- మండలం కేంద్రంలోని రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి





**సంగెం,మార్చి 22(ప్రజాజ్యోతి):** ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.ఆదివారం రోజున సంగెం మండల కేంద్రంలోని రైతు వేదికలో అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు.65 మంది లబ్ధిదారులకు 65లక్షల 7540 రూ.విలువ గల కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ 48 మంది లబ్ధిదారులకు 16లక్షల 36వేల రూపాయలు ముఖ్య మంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు.ఇప్పటివరకు మండల వ్యాప్తంగా 1071 మంది లబ్ధిదారులకు 7 కోట్ల 56 లక్షల 21వేల 724 రూ లను పంపిణీ చేసామన్నారు.కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం పేదింటి ఆడబిడ్డల పెళ్ళికి వరంగా మారిందన్నారు.పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని తెలిపారు.పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని,ఇది ప్రజల ప్రభుత్వం అని అన్నారు.గత ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వల్ల కళ్యాణ లక్ష్మి, సీఎంఆర్ ఎఫ్ చెక్కులు ఆలస్యం అయ్యాయని,కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో సకాలంలో లబ్ధిదారులకు అందేలా కృషి చేస్తున్నామని అన్నారు.పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని, ఇది ప్రజల ప్రభుత్వం అని అన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాజ్ కుమార్,ఎంపిడిఓ రవీందర్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చోళ్లేటి మాధవరెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్లు మెట్టుపల్లి రమేష్,కేశవులు,నియోజకవర్గ అధికార ప్రతినిధి జనగాం రమేష్ గౌడ్,మండల సమన్వయ కమిటీ సభ్యులు కందగట్ల నరహరి,జగన్నాధాచారి,కిషోర్ యాదవ్,ఆయా గ్రామాల సర్పంచులు పేర్ల లలిత,వేల్పుల రాజు,గాలి చేరాలు,కోడూరి శ్రీనివాసరావు,పులి రమేష్,గోపతి రవి,నర్సింహా,శ్రీనివాస్ గౌడ్,చంద్రమౌళి,శ్రీనివాస్,గూడా విజయ్,అవినాష్,సదయ్య, అధికారులు, లబ్ధిదారులు,తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

- ఎంఆర్‌పిఎస్ డిమాండ్.



**చెన్నారావుపేట మార్చి 22 (ప్రజా జ్యోతి)** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు మాదిగలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని ఎంఆర్‌పిఎస్ తెలంగాణ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఈనెల 30న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద చేపట్టనున్న నిరాహార దీక్షను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఆదివారం చెన్నారావుపేట మండలంలో ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ ఆదేశాల మేరకు...మండల అధ్యక్షురాలు పైస రజిత ఆధ్వర్యంలో నిరాహార దీక్షకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి నర్సంపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆకులపెల్లి ఉప్పలయ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రభుత్వం మాట తప్పకుండా ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పదకొండవ వార్డు సభ్యుడు ఇసాంపెల్లి అయిలయ్య, నాయకులు బొమ్మకంటి పోషాలు, సాధు రాజు, కేశపాక యాకూబ్, పాంధిల్లా రాజేందర్, పైస రాజు, పైస రాములు, పైస లక్ష్మణ్, మట్టేవాడ ప్రశాంత్, జంగిలి సమ్మక్క, చాతల్ల వసంత పాల్గొన్నారు.

# జెట్టబోయిన విజేందర్ కుటుంబానికి అండగా నిలిచిన జనతా ట్రస్ట్

- ఆర్థిక సహాయంగా 20 వేల రూపాయలు అందజేత.



**చెన్నారావుపేట మార్చి 22 (ప్రజా జ్యోతి )** చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన జెట్టబోయిన విజేందర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మృతి ఆ కుటుంబానికి తీరని లోటు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు జనతా ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి వారి నివాసానికి చేరుకొని విజేందర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.బాధిత కుటుంబానికి అండగా నిలుస్తూ, విజేందర్ కుమార్తెల భవిష్యత్తు కోసం జనతా ట్రస్ట్ తరపున 20,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.దుఃఖంలో ఉన్న కుటుంబ సభ్యులకు తమ వంతు మద్దతు తెలియజేస్తూ, ధైర్యంగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో జనతా ట్రస్ట్ సభ్యులు గండు నవీన్, శీలం భానుప్రసాద్, పెంతల శ్రీకాంత్, మరియు ఇతర మిత్రులు దామరప్పుల శేఖర్, వనపర్తి మల్లయ్య, కిసరి సాంభ రాజు, తడుక వినయ్, మురహరి విజయ్, కుమారస్వామి, వీరేంద్రనాథ్, రమేష్, విగ్నేష్, శివ, సందీప్, నరేష్, కాటి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 24న కలెక్టరేట్ల ముందు నిరసన ప్రదర్శన

- టిపిటీఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అశోక్, వీరస్వామి




**వరంగల్ సిటీ, మార్చి 22(ప్రజాజ్యోతి ):** విద్యా రంగ సమస్యలపై నిరసన తెలుపుతూ ఈనెల 24న కలెక్టరేట్ల ముందు ధర్నా చేపడుతున్నట్లు టిపిటిఎఫ్ నాయకులు తెలిపారు. విద్యారంగానికి బడ్జెట్లో 20 శాతం నిధులు కేటాయించాలని, ఉద్యోగ ఉపాధ్యాయులకు పిఆర్సి వెంటనే ప్రకటించాలని, పెండింగ్ డిఏలు, బకాయిలు వెంటనే చెల్లించాలని, రిటైర్డ్ టీచర్ల పెన్షన్ బకాయిలు వెంటనే చెల్లించాలని, సిపిఎస్ రద్దు చేసి ఓపీఎస్ అమలు చేయాలని,కేజీబీవీ, మోడల్ స్కూల్స్, గిరిజన ఆశ్రమ రెసిడెన్షియల్ స్కూల్ టీచర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వీటిపై ఈనెల 24న తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాలయాల ముందు టి పి టి ఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నిరసన ప్రదర్శనకు పిలుపు ఇవ్వనైనది. కావున వరంగల్ జిల్లాలోని ఉపాధ్యాయులందరూ ఈ నిరసన ప్రదర్శనలో పాల్గొని విజయవంతం చేయాలని ఊటుకూరి అశోక్, ఈదుల వీరస్వామి పిలుపునిచ్చారు.

# ఒక్కసారిగా పెరుగుతున్న విద్యుత్ వోల్టేజీ...బిక్కుబిక్కుమంటున్న అమీనాబాద్

- అధిక వోల్టేజీ విద్యుత్ తో ఇళ్లల్లో కాలిపోతున్న టీవీలు, ఫ్రిజ్లు
- 11KV లైన్ల నిర్లక్ష్యంపై గ్రామస్థుల ఆందోళన.



**చెన్నారావుపేట మార్చి 22 (ప్రజా జ్యోతి )** మండల కేంద్రములోని అమీనాబాద్ గ్రామంలో విద్యుత్ శాఖ నిర్లక్ష్యం ప్రజలను భయాందోళనకు గురిచేస్తోంది. ఇళ్లలోకి సరఫరా అయ్యే లో-టెన్షన్ (LT) లైన్ల పైనా ప్రమాదకరమైన 11KV లైన్లు ఉండటంతో నిత్యం షార్ట్ సర్క్యూట్‌లు సంభవిస్తున్నాయి. ఎర్త్ సమస్యతో విద్యుత్ వోల్టేజీ ఒక్కసారిగా పెరిగి, ఇళ్లల్లోని టీవీలు, ఫ్రిజ్లు వంటి ఎలక్ట్రానిక్ పరికరాలు కాలిపోతుండటంతో గ్రామస్థులు కన్నీరుమున్నీరవుతున్నారు. సాధారణంగా విద్యుత్ సరఫరాలో పాటించాల్సిన కనీస ప్రమాణాలను అధికారులు విస్మరిస్తున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఎల్ టీ లైన్, 11KV లైన్ మధ్య ఉండాల్సిన దూరం పాటించకపోవడం వల్ల, వర్షాలు పడకపోయినా తరచుగా విద్యుత్ లీకేజీలు జరుగుతున్నాయి.కరెంట్ ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు ప్రమాదం జరుగుతుందో తెలియని స్థితిలో ఉన్నాం. ఇప్పుడు ఇళ్లల్లో వస్తువులు కాలిపోతున్నాయి.. రేపు షార్ట్ సర్క్యూట్ జరిగి ఇళ్లు తగలబడితే, మనుషులు చనిపోతే ఎవరు బాధ్యత వహిస్తారు? అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.ఈ సమస్యపై ఇప్పటికే పలుమార్లు స్థానిక విద్యుత్ అధికారులకు ఫిర్యాదు చేసినా, వారు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. సమస్యను పరిష్కరించాల్సింది పోయి, మొక్కుబడిగా సమాధానాలు చెబుతున్నారని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు క్షేత్రస్థాయిలో పరిస్థితిని పరిశీలించి, ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ లైన్లను సరిచేయాలని, ముప్పును తప్పించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

# గుండెపోటుతో వ్యక్తి మృతి



**ఏటూర్ నాగారం మార్చి 22 ప్రజా జ్యోతి** మండల కేంద్రంలోని శంకరాజపల్లికి చెందిన లింకల చంద్రం చిన్నోడు ఆదివారం ఉదయం పదిగంటల సమయంలో ఇంటి నుంచి బయటికి రాగానే ఒక్కసారిగా కుప్పకూలాడు. 108 సిబ్బంది పరీక్షించి అప్పటికే మృతి చెందాడని ఆయన ఆకాశములుగా మరణం గ్రామంలో విషాద వాతావరణ నేలకొంది దీంతో గ్రామంలో విషాయాలు నెలకొన్నాయి. కుటుంబ సభ్యులు బోరున విలపించడంతో గ్రామస్తులు కంటతడి పెట్టారు

## స్కూల్ స్థలం ఆక్రమించాడని వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తమని

- ఏటూరునాగారం మండలం
- ఆకులవారి ఘనపూర్ లో మాదిగ రిజర్వేషన్ పోరాట
- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు వావిలాల స్వామి మాదిగ సందర్శన



**ఏటూర్ నాగారం మార్చి 22 ప్రజా జ్యోతి** మండల కేంద్రంలో నీ మనస పల్లి 12 వార్డు దళిత కాలినిలో ఏంపల్లి అచ్చిబాబు స్కూల్ స్థలం ఆక్రమించాడని వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తమని మాదిగరిజర్వేషన్ పోరాటసమితి జిల్లా మరియు రాష్ట్ర కమిటీలు వారి దర్యాప్తులో తేలడం జరిగింది గతంలో ఏంపల్లి అచ్చిబాబు ఇట్టి స్థలమును ప్రభుత్వ పాఠశాలకు దహనం చేశాడని ఆ భూమికి సంబంధించి ఏ ఒక్క గజం కూడా అక్రమనకు గురికాలేదని సంఘ నాయకులు తేల్చి చెప్పారు కావాలని ఒక మాదిగ కుటుంబానికి సంబంధించిన వారిని కొంతమంది వ్యక్తులు బూటకపు మీడియా పేరుతోనే వాస్తవాలు తెలియకుండా అవాస్తవాలు ప్రచురిస్తున్నారని వారు తెలియజేశారు గతంలో స్కూల్ నిర్మాణానికి వారి స్వంత భూమిని దహనం ఇచ్చినటువంటి భూమిని ఏమి అవసరమని కబ్జాకు గురైందని అడుగుతున్న వారు గమనించాలని అచ్చిబాబుకు కబ్జా చేసే అవసరం ఏముంటుందని కబ్జా చేసే స్థితిలో మాదిగలు లేరని సమాజం మొత్తంకు తెలుసు కానీ మాదిగలపై కొంతమంది పడని వ్యక్తులు నిందారోపణలు చేస్తున్నారని ప్రభుత్వ అధికారులు గమనించాలని ఇకనైనా దళిత అణగారిన వర్గాల ప్రజల పై ఆరోపణలు చేస్తున్న వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిక్ నిరోధిక చట్టం కింద కేసు నమోదు చేయాలని సంఘం నాయకులు డిమాండ్ చేశారు కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు వావిలాల స్వామిమాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లాసీనియర్ నాయకులు ఏంపల్లి శంకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు దీపాక సతీష్మాదిగ పరిదల సతీష్ మాదిగ ఏటూరునాగారం మండల అధ్యక్షులు ఏంపెల్లి జాషువామాదిగ తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్ర గ్రామమే ఆరోగ్యకర జీవితం

- రోహిరు గ్రామ సర్పంచ్ కావిరి అర్జున్



**ఏటూర్ నాగారం మార్చి 22 ప్రజా జ్యోతి** ఏటూర్ నాగారం మండలంలోని రోహిరు గ్రామంలో 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా ఆదివారం విస్తృత స్థాయిలో పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన రహదారులు, డ్రైనేజీలను శుభ్రపరిచే పనులను చేపట్టి గ్రామాన్ని శుభ్రంగా మార్చేందుకు చర్యలు తీసుకున్నారు. ప్రపంచ నీటి దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన జల మహోత్సవంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ కావిరి అర్జున్, కార్యదర్శి హిరు నాయక్ గ్రామస్తులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ కావిరి అర్జున్ మాట్లాడుతూ, "పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత. గ్రామం శుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారు. నీటి వనరులను సంరక్షించడం మనందరి కర్తవ్యము" అని అన్నారు. కార్యదర్శి హిరు నాయక్ మాట్లాడుతూ, "ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల యాక్షన్ ప్లాన్ విజయవంతం కావాలంటే ప్రజల సహకారం ఎంతో అవసరం. ప్రతి ఇంటి ముందూ పరిశుభ్రత పాటించాలి" అని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ డోంగిరి మధుబాబు వార్డు సభ్యులు గజ్జల అంకుల్ మాజీ వార్డు సభ్యులు కొండగొర్ల నరసింములు సోదరి రాజేశ్వరి డోంగిరి రామాంజలి గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రమదానం చేశారు. పరిశుభ్రతతో పాటు నీటి సంరక్షణపై అవగాహన కల్పిస్తూ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# పారదర్శకత మరిచిన అధికారులు

- ట్రాన్స్‌ఫర్‌ల పేరిట లక్షల్లో వసూళ్లు?

**ములుగు /గోవిందరావు పేట** జిల్లా అధికార యంత్రాంగం పారదర్శకతను పక్కన పెట్టి, పంచాయతీ కార్యదర్శుల ట్రాన్స్‌ఫర్‌ల పేరుతో భారీ స్థాయిలో దోపిడి జరుగుతోందన్న ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయి. ముఖ్యంగా వాజేడు, నుగురూ, వెంకటాపురం మండలాల్లో విధులు నిర్వహిస్తున్న కొందరు పంచాయతీ కార్యదర్శులపై అవినీతి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామ పంచాయతీల్లో అభివృద్ధి పనులు సక్రమంగా జరగకపోయినా, కొందరు కార్యదర్శులు లక్షల రూపాయల అవినీతికి పాల్పడుతున్నారని సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు ఆరోపిస్తున్నారు. కొన్ని గ్రామాల్లో ఒక్కొక్క కార్యదర్శి రూ.20 లక్షలకు పైగా అక్రమాలకు పాల్పడ్డారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇలాంటి ఆరోపణలు ఎదుర్కొంటున్న కార్యదర్శులు బదిలీల కోసం కూడా ముడుపులు ఇచ్చి, తమకు అనుకూల ప్రాంతాలకు వెళ్లేందుకు ప్రయత్నిస్తున్నారని సమాచారం. ముఖ్యంగా మంగపేట మండలానికి బదిలీ కోసం లక్షల్లో డబ్బులు డిమాండ్ చేస్తున్నారన్న ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి.

ప్రభుత్వ నిధులతో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యతకు బదులుగా లాభాలకే ప్రాధాన్యం ఇస్తూ, కొందరు అధికారులు కార్యదర్శులతో కుమ్మక్కై అవినీతి చర్యలకు పాల్పడుతున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో పారదర్శకంగా ఉండాల్సిన వ్యవస్థ కొంతమంది అధికారుల చేతిలో అవినీతి కేంద్రంగా మారిందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

### »» కోట్ల రూపాయల దోపిడి..?

జిల్లాలో పలు అభివృద్ధి పనుల్లో నిబంధనలు పక్కన పెట్టి నాణ్యతలేని పనులు చేసి కోట్ల రూపాయలు అక్రమంగా దోచుకుంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ప్రజా ధనం దుర్వినియోగం అవుతున్నప్పటికీ, ఉన్నతాధికారులు మౌనం పాటించడం అనుమానాలకు తావిస్తోంది.

పంచాయతీ కార్యదర్శుల ట్రాన్స్‌ఫర్‌లలో కూడా భారీగా డబ్బులు చేతులు మారుతున్నాయని, బదిలీ కోసం లక్షల్లో డిమాండ్ చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. డబ్బులు ఇవ్వకపోతే ఇబ్బందులు సృష్టిస్తున్నారన్న ఆరోపణలు మరింత తీవ్రతరం అవుతున్నాయి.

### »» ప్రజల్లో ఆగ్రహం... విచారణకు డిమాండ్

ఈ వ్యవహారంపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. అవినీతి అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. జిల్లా స్థాయిలో ఓ ఉన్నత అధికారి బదిలీల వ్యవహారంలో కీలక పాత్ర పోషిస్తున్నారన్న అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. అధికారులు స్పందించి విచారణ చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.


## ఖిలా వరంగల్ ఈద్గాలో ఘనంగా ఈదుల్ ఫితర్



**వరంగల్ సిటీ, మార్చి 22(ప్రజాజ్యోతి):** వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ఖిలా వరంగల్ ఈద్గాలో పవిత్ర ఈదుల్ ఫితర్ నమాజ్ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి కొండా సురేఖ పాల్గొని ముస్లిం సోదరులతో కలిసి పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. నమాజ్ అనంతరం కాంగ్రెస్ నాయకులు మొహమ్మద్ మాక్దూమ్ అహ్మద్,మహమ్మద్ షకీల్ అహ్మద్,మొహమ్మద్ ముస్తాక్ అహ్మద్,మొహమ్మద్ యాకుబ్, మహమ్మద్ నిసార్ అహ్మద్,తదితరులు కలిసి మంత్రి కొండా సురేఖకు శాలువాతో ఘన సన్మానం చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఖిలా వరంగల్ ఈద్గా అభివృద్ధికి ప్రభుత్వం తరపున కోటి రూపాయల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు.మైనార్టీ సోదరులతో కలిసి ఈద్ పండుగలో పాల్గొనడం తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు.గంగా–జమున నదులు కలిసి ప్రవహించినట్లే భారతదేశ సంస్కృతిలో అన్ని కులాలు,మతాలు ఐక్యంగా,సఖ్యతతో జీవించడం ఎంతో గొప్ప విషయమని పేర్కొన్నారు.దేశంలో శాంతి, సామరస్య వాతావరణం కొనసాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వరంగల్ మేయర్ గుండు సుధారాణి,వక్ఫ్ ఇన్స్పెక్టర్ మొహమ్మద్ రియాజుద్దీన్,ఎమ్మార్వో మహమ్మద్ ఇక్బాల్,ముస్లిం మత పెద్దలు,ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతంపై దృష్టి సారించాలి

- టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గొప్ప సమ్మారావు




**ఏటూర్ నాగారం మార్చి 22 ప్రజా జ్యోతి** కొద్ది మంది ధనవంతుల కోసం విదేశీ విద్యాలయాలను ఆహ్వానించడం కాకుండా రాష్ట్ర ప్రజలందరికీ నాణ్యమైన విద్యను అందించడానికి ప్రభుత్వ పాఠశాలల బలోపేతం దిశగా రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గొప్ప సమ్మారావు డిమాండ్ చేశారు . తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్ యుటిఎఫ్) ములుగు జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు పోడెం సమ్మయ్య అధ్యక్షతన ఆదివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏటూరునాగారం లో జరిగింది. సమావేశంలో సమ్మారావు మాట్లాడుతూ రాష్ట్రంలో యుకె పాఠశాలల ఏర్పాటు కోసం ఆయా యాజమాన్యాలతో రాష్ట్ర ప్రభుత్వ అధికారులు చర్చలు జరిపి ఆహ్వానించడం పట్ల విస్మయం వ్యక్తం చేశారు. ఎవరి ప్రయోజనాల కోసం ఈ పాఠశాలలను ఆహ్వానిస్తున్నారని ప్రశ్నించారు. ప్రజలందరికీ సమానమైన, నాణ్యమైన విద్యను అందించాల్సిన బాధ్యతను విస్మరించి, కొందరికే నాణ్యమైన విద్యను పరిమితం చేయాలనే ఆలోచన సరికాదన్నారు. గత ప్రభుత్వం కొన్ని వందల గురుకులాలను ఏర్పాటు చేసి ప్రభుత్వ పాఠశాలలను గాలికొదిలేసింది. ఈ ప్రభుత్వం కూడా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ అనే ఆకర్షణీయమైన పేర్లతో ప్రభుత్వ రంగంలో నాణ్యమైన విద్యను కొందరికే పరిమితం చేస్తోంది. బడ్జెట్ కేటాయింపులు కూడా అదే విషయాన్ని స్పష్టం చేస్తోందన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలంటే ప్రాథమిక పాఠశాలల్లో నర్సరీ, కెజి తరగతులు ప్రారంభించాలని, పర్యవేక్షణ అధికారుల ఖాళీల భర్తీకి చర్యలు తీసుకోవాలని, జిఒ 25 ను సవరించి ప్రతి ప్రాథమిక పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు, 50 మంది విద్యార్థులు మించిన పాఠశాలల్లో తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షులు పోడెం మాట్లాడుతూ పిఆర్సీ రిపోర్టు విడుదల చేసి 1.07.2023 నుండి అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్ డిఎలు, పెండింగ్ బిల్లుల మంజూరు, వివిధ యాజమాన్యాల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి జెఎసి ఆధ్వర్యంలో పోరాటానికి సిద్ధం కావాలని లేని పక్షంలో టిఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో స్వతంత్ర పోరాటం చేస్తామని ప్రకటించారు. మార్చి 29 న జోగులాంబ జిల్లా గద్వాల జిల్లా ఆలంపూర్ లో జరిగే టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ సమావేశంలో కార్యాచరణను నిర్ణయిస్తామని అన్నారు. ఈ సమావేశంలో ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డి వాసుదేవ రెడ్డి, ఉపాధ్యక్షులు జక్కుల వెంకటస్వామి, కోశాధికారి ములూకాల వెంకటస్వామి, జిల్లా కార్యదర్శులు కొండ చెంచయ్య కొర్ర శివరాం, పోడెం ప్రసాద్, గుండం పురుషోత్తం, గడ్డం శ్రీనివాస్, అల్లెం శ్రీనివాస్, గట్టి సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మరులు అన్ని రంగాలలో రాణించాలి

- ప్రముఖ వైద్యులు డా.ఆకారపు రాజగోపాల్
- రంగశాయిపేటలో ఘనంగా శాలివాహన చక్రవర్తి జయంతి వేడుకలు



**వరంగల్ సిటీ, మార్చి 22 (ప్రజాజ్యోతి):** కుమ్మరులు(శాలివాహనులు) అన్ని రంగాల్లో రాణించాలని ప్రముఖ వైద్యులు డా. ఆకారపు రాజగోపాల్ అన్నారు. ఆదివారం శ్రీ శాలివాహన చక్రవర్తి జయంతి సందర్భంగా వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని రంగశాయిపేటలో శ్రీ శాలివాహన (కుమ్మరి) డెవలప్మెంట్ అండ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో స్థానిక సంఘం భవనంలో శ్రీ శాలివాహన చక్రవర్తి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ ఆకారపు రాజగోపాల్, సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఆవునూరి రవి, కందికొండ మోహన్ లతో కలిసి శాలివాహన చక్రవర్తి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజగోపాల్ మాట్లాడుతూ అఖండ భారతావనిని పరిపాలించిన చక్రవర్తుల్లో శాలివాహన చక్రవర్తి పాత్ర ప్రాధాన్యత సంతరించుకుందని, శాలివాహన శకంతో శక పురుషుడిగా శాలివాహన చక్రవర్తి చరిత్ర పుటల్లో నిలిచారని అన్నారు. శాలివాహన చక్రవర్తి ధైర్యసాహసాలు, ప్రజల పట్ల నిబద్ధత, న్యాయపాలన నేటి తరానికి ఆదర్శమని అన్నారు. సమాజ అభివృద్ధికి ఐక్యత ఎంతో అవసరమని, ముఖ్యంగా యువత అన్ని రంగాలలో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కుమ్మరి సమాజం తమ సంప్రదాయ వృత్తిని కొనసాగిస్తూ ఆధునిక రంగాల్లో కూడా అభివృద్ధి సాధించాలని సూచించారు. అనంతరం డా. రాజగోపాల్ ను సంఘం సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సంఘం కోశాధికారి ఆవునూరి కుమారస్వామి, కార్యవర్గ, సర్వ సభ్యులు ఆవునూరి మల్లేశం, ఆవునూరి రాజ్ కుమార్, సముద్రాల రాజు, ప్రకాష్, కందికొండ ముఖేష్, కొన్నె మల్లేశం తదితరులు పాల్గొన్నారు

## వినాయక పరపతి సంఘం సర్వసభ్య సమావేశం

- నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక




**వరంగల్ సిటీ, మార్చి 22(ప్రజాజ్యోతి):** నగరంలోని రంగశాయిపేటలో గల వినాయక పరపతి సంఘం 14వ సర్వసభ్య సమావేశం (28వ వార్షికోత్సవం) ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు తీర్మానాలు ఆమోదించారు.సంఘ అభివృద్ధి దృష్ట్యా సభ్యుల సహకారం పెంపొందించేందుకు సాధారణ అప్పు వడ్డీని రూ.1 నుంచి 0.50 రూ.లకు మార్చినట్లు తెలిపారు. రూ.2,50,000 వరకు సాధారణ అప్పులు ఇవ్వాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నిక చేసి ఆమోదించారు. గౌరవ అధ్యక్షులుగా వడ్లకొండ మల్లికార్జున్, అధ్యక్షులుగా బత్తిని వీరభద్రయ్య, ప్రధాన కార్యదర్శిగా కేడల మల్లేశం ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా అడుప ప్రభాకర్, సహాయ కార్యదర్శిగా పెరుమాండ్ల రమేష్, కోశాధికారిగా కోలా రాము, సహా కోశాధికారిగా అడ్లగట్ల సంపత్ బాధ్యతలు స్వీకరించారు. ఆర్గనైజర్లుగా పాల రంజిత్, విలాసాగరం శ్రీధర్, బమ్మెర కుమారస్వామి, గణాంక పరిశీలకులుగా వడ్లకొండ మహేష్ ఎంపికయ్యారు. ముఖ్య సలహాదారులుగా కత్తి కుమారస్వామి, కేడల జనార్ధన్, విలాసాగరం శ్రీనివాస్, పోశాల మల్లికార్జున్, అనుమాండ్ల రమేష్ ఎన్నికైనట్లు తెలిపారు. ఈ సమావేశంలో సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.

## రైతు ఉత్సవాలకు తరలిన రైతులు, నాయకులు



**వర్ధన్నపేట, మార్చి 22 ప్రజా జ్యోతి** వర్ధన్నపేట మండలం, పలు గ్రామాల నుండి రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట్టలో జరుగుతున్న రైతు ఉత్సవాలు మరియు ఆయిల్ ఫామ్ రిఫైనరీ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి బయలుదేరారు.ఏఈఓ రాజేందర్ ఆధ్వర్యంలో, ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ పర్యటన నిర్వహించబడింది. వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు ఆదేశాల మేరకు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యం, జిల్లా నాయకుడు పోశాల వెంకన్న గౌడ్ ఆధ్వర్యంలో ఇల్లంద, కట్రియాల, రామోజీ కుమ్మరిగూడెం తండా గ్రామాల నుండి రైతులు బస్సులో బయలుదేరారు.ఈ సందర్భంగా వెంకటయ్య, సత్యం, వెంకన్న గౌడ్ మీడియాతో మాట్లాడుతూ, గత రెండు రోజులుగా నిర్వహించిన రైతు ఉత్సవాల్లో పంటల మార్పిడి, ఆయిల్ ఫామ్ సాగు పద్ధతులు, తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి సాధించే మార్గాలపై శాస్త్రవేత్తలు, నిపుణులు రైతులకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. నేడు చివరి రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొననున్నందున సమావేశానికి హాజరవుతున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ విభాగం జిల్లా నాయకుడు మరుపట్ల సాయికుమార్, మైదము బుచ్చి మల్లు, మార్కెట్ డైరెక్టర్ ఎద్దు శ్రీనివాస్, ఇల్లంద గ్రామ శాఖ అధ్యక్షుడు ఎద్దు రాజేంద్ర ప్రసాద్, గుంటి కుమారస్వామి, రాజామల్లా రెడ్డి, వెంకటరమణ రెడ్డి, పసునూరి జగన్, మంద భాస్కర్, జోగుల పరిశారములు, దుప్పెల్లి ఏలీయా, పెంచాల హేమలత, అబర్ల నిర్మల, బొమ్మెర పద్మ, ఎద్దు రజిత తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి సహకారంతో పెద్దమ్మ తల్లి దేవాలయానికి నూతన బోర్ మోటర్

- ప్రారంభించిన టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్.



**నర్సంపేట మార్చి 22 (ప్రజా జ్యోతి)** నర్సంపేట పట్టణంలోని వరంగల్ రోడ్ లో గల పెద్దమ్మ తల్లి దేవాలయనికి.దేవాలయం కమిటీ సభ్యుల విజ్ఞప్తి మేరకు.శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి వారి ప్రత్యేక నిధుల నుండి బోర్ మోటర్ అందజేయగా. టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ పెద్దమ్మ తల్లి దేవాలయం కార్యవర్గ సభ్యులందరీతో కలిసి నూతన మోటార్ ను ప్రారంభించడం జరిగింది.ఆలయానికి వచ్చే భక్తులకు నీటి ఎద్దడి కలగకుండా ఉండేందుకు,ముఖ్యంగా వేసవి కాలంలో తాగునీరు ఇతర అవసరాల బోర్ మోటార్ను అందజేసిన శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి కి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని అన్నారు.భవిష్యత్తులో కూడా దేవాలయానికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు తమ వంతు సహకారం అందిస్తామని,భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తామని టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం పెద్దమనుషులు ముత్యాల సతీష్,కొలువుల వెంకటేశ్వర్లు,కటా ప్రభాకర్,27వ వార్డు కౌన్సిలర్ ములకల సాంబయ్య వినోద,మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి,మాజీ వార్డ్ మెంబర్ గందు గిరి,యువజన కాంగ్రెస్ నాయకులు పంబి వంశీ కృష్ణ,ములకల మనీష్,దేవోజు హేమంత్,చీకటి శివమణి,ఆలయ కార్యవర్గ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నీరు జీవకోటికి ప్రాణాధారం.. పొదుపు చేద్దాం భావితరాల కోసం

- సామాజిక వేత్తలు రతన్ సింగ్ ఠాకూర్, కోడిమాల శ్రీనివాసరావు




**వరంగల్ సిటీ, మార్చి 22(ప్రజాజ్యోతి):** "ప్రపంచ నీటి దినోత్సవం" సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా యూత్ ఫర్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం నీటి పొదుపుపై అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి యూత్ ఫర్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కోడిమాల శ్రీనివాసరావు మరియు ప్రముఖ పర్యావరణవేత్త ప్రొఫెసర్ రతన్ సింగ్ ఠాగూర్ ముఖ్య అతిథులుగా విచ్చేసి మంచినీటి ప్రాముఖ్యతపై ప్రజలకు వివరించారు. నీరు ప్రవహించే చోట సమానత్వము పెరుగుతుందని, నీరు అందరికీ సమానంగా అందితే సమాజంలో సమానత్వము మరియు ఐక్యత పెరుగుతాయని, నీరు జీవకోటికి ప్రాణాధారం నీరు లేనిదే జీవం లేదని అన్నారు. మనకు లభిస్తున్న నీటిలో మూడు శాతం మాత్రమే అందులో 0.3శాతం నీరు మాత్రమే త్రాగుటకు అనుకూలమైనది మిగతా నీరు అంతా ధ్రువ ప్రాంతాల్లో ఘన రూపంలో ఉందని మిగతా 97% అంతా సాగుకు, త్రాగుటకు ఉపయోగకరము అని అన్నారు. ఉన్న నీటిని పొదుపుగా వాడి భవిష్యత్ తరాల కోసం పొదుపు చేయాలని ప్రతి వర్షపు బొట్టును సంరక్షించాలని, అలాగే వృధాను అరికట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ ఫర్ సొసైటీ బాధ్యులు దేవిశ్రీ ప్రసాద్, నీరజ్, రుత్విక్, విష్ణు, రోహిత్ ,అర్జున్ కార్తికేయ, రాజు తదితరులు పాల్గొన్నారు.

## సకలకోటి మానవ, జీవరాశులకు,వృక్షాలకు నీరే ప్రాణాధారం

- -నేడు ప్రపంచ నీటి దినోత్సవం




**నర్సంపేట మార్చి 22 (ప్రజా జ్యోతి)** ఏ.ఎస్.ఆర్, ప్రతిభ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో, గౌడ సంఘం ప్రక్కన నివాసం ఉన్నటువంటి మహిళలకు నీటి వాడకం పట్ల అవగాహన కల్పిస్తూ, రానున్న వేసవి కాలం లో ఎండ తీవ్రత ఎక్కువ ఉంటుందని,తద్వారా భూగర్భజలాలు అడుగంటిపోతాయని వాతావరణ శాఖ హెచ్చరించింది.భూమి మీద ఉన్న మొత్తం నీటిలో మానవాళికి ఉపయోగపడేది .2.5 శాతం మాత్రమే మిగతా 97.5 శాతం ఉపయోగపడని సముద్రపు ఉప్పు నీరే.కాబట్టి,ప్రజలు ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టి పొదుపుగా వాడుకోవాలని,భూగర్భజలాలను కాపాడుకోవాలని, భవిష్యత్ తరాలను రక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉన్నదని డివిజన్ స్వచ్ఛంద సంస్థల అధ్యక్ష,ఉపాధ్యక్షులు గిరిగాని సుదర్శన్ గౌడ్,ఎర్రబోయిన రాజశేఖర్ అన్నారుఈ కార్యక్రమం లోస్వయంకృషి సంస్థ బాధ్యుడుబెజ్జంకిప్రభాకర్,వెంకటస్వామి,చారి, నాడెం ఉప్పలమ్మ,మాధవి,శ్వేత, స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తే కఠిన చర్యలు

- ఎస్ఐ పోచంపల్లి సతీష్ హెచ్చరిక



**చిట్యాల( ప్రజా జ్యోతి ) మార్చి 22,** మండల కేంద్రంలోని కిరాణా షాపు యజమానులతో ఎస్ఐ పోచంపల్లి సతీష్ ఆదివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన షాపు యజమానులకు పలు కీలక సూచనలు హెచ్చరికలు జారీ చేశారు మైనర్లకు 18 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న యువకులకు గుట్కా, సిగరెట్లు ఇతర పొగాకు ఉత్పత్తులను విక్రయించకూడదని ఎస్ఐ కఠినంగా ఆదేశించారు. యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఈ నిబంధనను ప్రతి ఒక్కరూ పాటించాలని తెలిపారు. కఠిన చర్యలునిబంధనలు అతిక్రమించి మైనర్లకు మత్తు పదార్థాలు లేదా పొగాకు ఉత్పత్తులు విక్రయించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సీసీ కెమెరాల ఏర్పాటు ప్రతి కిరాణా షాపు యజమాని తమ షాపు వద్ద షాపు పరిసర ప్రాంతాలు కవర్ అయ్యేలా విధిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఇది నేరాల నియంత్రణకు అలాగే షాపుల భద్రతకు ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు యువతను వ్యసనాలకు దూరంగా ఉంచడానికి వ్యాపారస్తులందరూ పోలీసు వారికి సహకరించాలని ఈ సందర్భంగా ఎస్ఐ సతీష్ కోరారు.

## నీటి సమస్యపై వినతి

**చిట్యాల( ప్రజా జ్యోతి ) మార్చి 22,** స్థానిక సర్పంచ్ తౌటం లక్ష్మి ఆదేశాల మేరకు ఆదివారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు గ్రామంలో ఉన్న నీటి సమస్య గురించి వివరంగా తెలియజేస్తూ మామిడికుంట చెరువు నుండి పోలీస్ స్టేషన్ పరిధిలోని వాటర్ ట్యాంక్ కి నీటి సరఫరా చేయడం వల్ల గ్రామ పంచాయతీ పరిధిలోని చిట్యాల, రామ్ నగర్ కాలనీ వాసులకు శాశ్వతంగా నీటి సమస్యను తీర్చడం జరుగుతుంది. ఇట్టి సమస్యను ఎమ్మెల్యే దృష్టిసారించి ఫండ్ రిలీజ్ చేయించి సమస్యను పరిష్కరించాలని వినతి పత్రం అందించారు.

## అంత్యక్రియలకు ఆర్థిక చేయూత

- - మానవత్వం చాటుకున్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు



**వెంకటాపురం,మార్చి 22 (ప్రజాజ్యోతి ):** అనారోగ్యంతో బాధపడుతూ తుది శ్వాస విడిచిన ఆదివాసీ మహిళ అంత్యక్రియలకు ఆర్థిక సహాయం చేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్.ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని పాత్రాపురం గ్రామపంచాయతీ పరిధి పాలెం గ్రామంలో రేగ సమ్మక్క అనే ఆదివాసి మహిళ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతి చెందింది.నిరుపేద కుటుంబానికి చెందిన ఆమె మృతి చెందిన విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పార్టీ కార్యకర్తలతో కలిసి మృతురాలి కుటుంబాన్ని సందర్శించి నివాళులర్పించారు.కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు.అనంతరం అంత్యక్రియల నిమిత్తం రూ.5 వేల నగదును కుటుంబ సభ్యులకు అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు నిరుపేద ఆదివాసి కుటుంబానికి అందే విధంగా పార్టీపరంగా సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు.

# వర్ధన్నపేటలో బిఆర్ఎస్ ప్రెస్ మీట్.

- కాంగ్రెస్ బడ్జెట్‌పై విమర్శలు.



**వర్ధన్నపేట మార్చి 22, ప్రజా జ్యోతి.** వర్ధన్నపేట మండల కేంద్రంలో ఆదివారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల, పట్టణ అధ్యక్షులు మరియు జడ్పీటీసీలు మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు సాధ్యం కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. 2026–27 ఆర్థిక సంవత్సరానికి కేటాయించిన బడ్జెట్‌లో ఇచ్చిన హామీల అమలుకు ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడం ప్రభుత్వం వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. ఈ బడ్జెట్ రాష్ట్ర ప్రజలను తీవ్రంగా నిరాశపరిచిందన్నారు. వారు పేర్కొన్న ముఖ్య అంశాలు ఇవి: రాష్ట్ర ఆర్థిక పద్దు నిరాశపరిచిందన్నారు. రిటైర్డ్ ఉద్యోగుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం చూపిందని అన్నారు. జాబ్ కాలెండర్ విడుదల చేయకపోవడం యువతను నిరాశకు గురి చేసిందన్నారు. మహాలక్ష్మి పథకంలో రూ.2500 హామీ అమలు కాలేదని విమర్శించారు. రైతు బంధు పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పక్కన పెట్టిందని ఆరోపించారు. కౌలు రైతుల సమస్యలను పట్టించుకోలేదన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుపై స్పష్టత లేకపోవడం గమనార్హమన్నారు. యువత అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించలేదన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు గత బడ్జెట్‌తో పోలిస్తే తగ్గించారని తెలిపారు. డిసెంబర్ 2023 నుండి డిసెంబర్ 2025 వరకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ.3.19 లక్షల కోట్లు అప్పు చేసిందని ఆరోపించారు. అన్ని వర్గాలను విస్మరించిన బడ్జెట్ ఇదేనని విమర్శలు గుప్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తుళ్ళ కుమారస్వామి, పట్టణ అధ్యక్షులు గోధుమల మధుసూదన్, మాజీ జెడ్పీటీసీ మార్గం భిక్షపతి, మున్సిపల్ కౌన్సిలర్లు సిల్వర్ కుమార్ స్వామి, తిరుపల్ సురేష్, తుమ్మల అరుణ శ్రీధర్, భానోత్ జ్యోతి నవీన్, మాజీ చైర్మన్ అంగోతు భిక్షపతి, ఎస్సీ సెల్ అధ్యక్షులు అయిత ఎల్లయ్య, కొండేటి శ్రీనివాస్, సిల్వర్ శ్రీధర్, తుమ్మల రవీందర్, పూజారి సుజాత రఘు, బాణోతు అనిత శ్రీనివాస్, మాజీ సర్పంచ్ జాను రాములు, మైనారిటీ నాయకులు ఎండి రహీమ్, కొండేటి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు మహోత్సవానికి భారీగా తరలిన మండల రైతులు





- ఏవో వీరభద్రం మండల వ్యవసాయ అధికారి

**రాయపర్తి మార్చి 22 ప్రజా జ్యోతి** ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆదివారం రైతు మహోత్సవ కార్యక్రమం సిద్దిపేట జిల్లా నర్మెట్ట గ్రామంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండలంలోని గ్రామాల నుండి రైతులు 250 మంది బయలుదేరి వెళ్లడం జరిగింది అని స్థానిక వ్యవసాయ శాఖ అధికారి వీరభద్రం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని ప్రారంభం చేయుచున్నారు.రైతులను ఉద్దేశిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్నటువంటి పథకాల గురించి తెలియజేస్తూ మరియు ఆల్ ఆయిల్ ఫామ్ రైతులను ప్రోత్సహిస్తూ వారికి అన్ని విధాలుగా అందుబాటులో ఉండే విధంగా ఆయిల్ ఫ్యాక్టరీని ప్రారంభించడం జరుగుతుంది. మరియు రైతులకు పంట పెట్టుబడి సహాయం నిధి కూడా రైతు భరోసాను ముఖ్యమంత్రి చేతుల మీదుగా విడుదల చేయడం జరుగుతుంది.ఈ కార్యక్రమానికి మండలంలో ఉన్నటువంటి రైతులు మహిళా సంఘాలు ప్రజా ప్రతినిధులు వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొనడం జరిగింది.

# పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- నిరుపేదలకు వరంము ఖ్యమంత్రి సహాయ నిధి
- సీఎం ఆర్ ఆఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణి ఎమ్మెల్యే యశశ్విని ఝాన్సీ రేడ్డి.
- 66 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే





**రాయపర్తి మార్చి 22 ప్రజా జ్యోతి** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన 66 మంది లబ్ధిదారులకు మంజురైనా 25 లక్షల 70 వేల ఐదువందల రూ. విలువైన సీఎం ఆర్ ఆఫ్ చెక్కులను ఆదివారం పంపిణి చేసిన పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు యశశ్విని ఝాన్సీ రేడ్డి. ఈ సందర్భంగా సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రేడ్డి కి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే యశశ్విని ఝాన్సీ రేడ్డి మాట్లాడుతూ వివిధ రకాల వ్యాధులకు ఆర్థికంగా ఇబ్బంది పడుతూ వైద్యం చేయించుకోలేని పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉదారంగా ఆర్థిక సహాయం అందించదానికి అండగా నిలుస్తున్నామ నితెలిపారు, సీఎం ఆర్ఆఫ్ పేద ప్రజలకు ఆర్థిక చేయుత ఇస్తుందని అని,గతంతో పోలిస్తే ప్రస్తుతం సీఎం సహాయనిధి ఎంతో వేగంగా అందుతోందని అన్నారు,పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని,ప్రజలందరూ సీఎం ఆర్ ఆఫ్ పట్ల అవగాహన కలిగి ఉండాలని పిలుపునిచ్చారు.ఎమ్మెల్యే యశశ్విని రేడ్డి వెంట ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఈదుల కంటి రవీందర్ రెడ్డి,బ్లాక్ అధ్యక్షుడు ఆమ్యా నాయక్,ప్రజా ప్రతినిధులు,వివిధ గ్రామల నాయకులు, కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.